అమృతాంజనీవారి
తామరమందు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 311 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 15-2-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

విశ్వవిద్యాలయాలకు తగినంత స్వాతంత్ర్యం ఉండాలి

ప్రభుత్వము, పరిషత్తులు జోక్యం పెట్టుకొనడం తగదని డా. లక్ష్మణస్వామి మొదలియార్ విమర్శ

వెంకటేశ్వర విశ్వవిద్యాలయప్రథమస్నాతకోత్సవం: ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి డాక్టరేట్ ప్రదానం

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

తిరుపతి, ఫిబ్రవరి 14: విశ్వవిద్యాలయాలలో ఒక ప్రత్యేకమైన ప్రభుత్వం నడుస్తూవుంటుందని, అందులోగూడా అధికారం, అందులో తరతమాలు, బాధ్యతలు వుంటాయని ప్రభుత్వము, వారి కార్యదర్శులు సరిగ్గా గుర్తించినట్లు కన్పించదని, విశ్వవిద్యాలయం హోదాను, అందులోను ముఖ్యంగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని హోదాను, అధికారాన్ని లెక్కచేయకుండా, ప్రభుత్వం సలహాలు తాఖీదులు ఇస్తూవుండడం తనకు ఎంతమాత్రం బాగుండలేదని, ఇందువల్ల విశ్వవిద్యాలయాల స్వాతంత్ర్యం దెబ్బతినిపోతోందని తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం ఇస్తూ డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ అన్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రథమ స్నాతకోత్సవం నేడు జరిగింది. ఇందుకోసంప్రత్యేకం పందిళ్ళువేశారు. విశ్వవిద్యాలయ కళాశాలముందు వేసిన పెండాల్లో, ఈ స్నాతకోత్సవంజరిగింది. విశ్వవిద్యాలయానికి రాష్ట్రగవర్నరు శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షతవహించారు.

ఉదయం చాలా అందంగా అలంకరించింది. విద్యుద్దీపాలు అందంగా అమర్చబడినాయి. స్నాతకోత్సవం అంటూ జరగడం ఈ ప్రాంతాల్లో ఇదే మొదటిగాబట్టి చుట్టుపట్లనుంచి జనం చాలామంది వచ్చారు.

చాన్సలర్ శ్రీ భీమసేన్ సచార్.

ముద్రాసు విశ్వవిద్యాయం ఉపాధ్యక్షుడుడా॥లక్ష్మణస్వామిమొదలియార్ను, స్నాతకోపన్యాస కునిగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాధికారులు ఎంచుకొనడం ఎంతో ఉచితంగా వుందనిపించింది.

1957 లో ఈ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో డిగ్రీపరీక్షలు, దినక్రింద వున్న అన్ని కళాశాలల్లోను, మొదటి పర్యాయం కొనసాగాయి. 408 మంది విద్యార్థులు, 89 మంది విద్యార్థినులు, డిగ్రీలు పుచ్చుకొన్నారు.

డిగ్రీపట్టాలు పుచ్చుకోవలసిన విద్యార్థులు 108 మంది, విద్యార్థినులు 10 మంది ఈ ఉత్సవానికి రాలేదు. వారికి పరోక్షంలో ఈపట్టాను ప్రదానంచేశారు.

విశ్వవిద్యాలయం అధ్యక్షుడు శ్రీ సాచార్ విశ్వవిద్యాలయ కళాశాల దగ్గరకురాగానే, విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలరు శ్రీ ఎస్. వి. వి. పట్టాభిరామారావు, ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజుల నాయుడు, రిజిస్ట్రారు శ్రీ రామానుజరావు నాయుడు, ఆయనకు ఎదురువెళ్లి స్వాగతంఇచ్చి, తీసుకువచ్చారు.

జాతీయవిద్యార్థి పైనికబృందం దీయడమను-ఇట్లా ఈ కాండ జరిగింది.

గవర్నరుకు గౌరవాభివందన మర్యాదలు జరిపింది.

విశ్వవిద్యాలయాధ్యక్షుడు రాగానే, ఆయన, ఇతరులు, స్నాతక వేషధ్యానను ధరించి, పందిరిలో ఉత్తరదిక్కుగా వున్న గౌరవస్థానం దేశంవైపు పునరుడించి వెళ్లారు. అక్కడ సెనెట్ సభ్యులు, విద్యార్థుల తరఫున, విద్యాధికారులకు వినమ్రతులైన గౌరవం నెరపారు. ఆతర్వాత సెనెట్ సభ్యులతోసహా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు, ప్రో ఛాన్సలరు, ఇతరవిద్యాధికారులు, స్నాతకోత్సవప్రదేశం చేరుకున్నారు.

ముఖ్యమంత్రికి "డాక్టర్ ఆఫ్ లాస్" పట్టప్రదానం

ఎవరి ఆసనాలనువారు స్వీకరించిన అనంతరం విశ్వవిద్యాలయాధ్యక్షుడు శ్రీ సాచార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఈ స్నాతకోత్సవ సందర్భంలో ధర్మశాస్త్ర పండితపట్టం ప్రసాదింపబడుతున్నట్లు ప్రకటించారు.

ఆ తర్వాత విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులునాయుడు సభను ఉద్దేశించి మాట్లాడారు. (వారి ప్రసంగం విడిగా ప్రచురించాము-సం)

ఆ తర్వాత శ్రీ సంజీవరెడ్డికి ధర్మశాస్త్రపండితపట్టప్రదానంజరిగింది. విశ్వవిద్యాలయం అధ్యక్షులు ఆ పట్టాన్ని ఆయనకు ప్రసాదించారు.

స్నాతకోత్సవ మర్యాదికాలన్నీ పూర్తి అయిన అనంతరం విశ్వవిద్యాలయాధ్యక్షులు పట్టభద్రులకు డిగ్రీపట్టాలను ఇచ్చారు. ప్రతివిద్యార్థిని, విశ్వవిద్యాలయాధ్యక్షులకి పరిచయం చేయడము,ఆయన ఆతని పట్టాను ఆతనికి అందీయడము-ఇట్లా ఈ కాండ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి

ఆ తర్వాత శ్రీ పద్మావతీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. రాజేశ్వరీ మూర్తి, పట్టప్రదానోత్సవ వివరాలను చదివి వినిపించారు. విశ్వవిద్యాలయాధ్యక్షులు వారి పట్టాలను వారికి ఇచ్చినట్లు ప్రకటించవలసినదిగా విశ్వవిద్యాలయాధ్యక్షుణ్ణి ప్రార్థించారు. దీనితో ఈ పట్టప్రదానోత్సవం ముగిసింది.

అప్పుడు విశ్వవిద్యాలయాధ్యక్షులు శ్రీ సచార్, డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ను స్నాతకోపన్యాసం ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు. స్నాతకోపన్యాసానంతరం జాతీయగీతంతో సభ సమాప్తమైంది.

సభాంతంలో విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులనాయుడు, స్నాతకోపన్యాసం ఇచ్చినందుకు డా॥ లక్ష్మణస్వామి మొదలియార్కు ధన్యవాదాలు తెలియజేశారు.

డా. లక్ష్మణస్వామి మొదలియార్.

డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ ప్రసంగం

విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో ప్రభుత్వమేగాక, కొన్ని అఖిలభారత పరిషత్తులు గూడా ప్రమేయం పెట్టుకొని, ఆ స్వాతంత్ర్యాన్ని ఎట్లా అరికడుతున్నది, డా॥ మొదలియార్ వారి ప్రసంగంలో వివరించారు. "విశ్వవిద్యాలయాలలో పాఠ్యక్రమాన్ని గురించి, అధ్యయన విధానాన్ని గురించి,ప్రభుత్వాధికారులు పరోక్షంగాను, అపరోక్షంగాను తెలిపేరులు పంపిస్తూ వుంటారు. కొంతమంది పెద్దఅధికారులు విశ్వవిద్యాలయాలలో ఇది చెప్పవద్దు, ఇది చెప్పరాదు అంటూ ఉపన్యాసాలాలు చెబుతూ వుంటారు. వైద్య విద్య మొదలైన విషయాలలో భారతీయ వైద్య పరిషత్తు ప్రమేయం అధికంగా వుంటోంది. పుస్తకాల దగ్గరనుంచీ, పరీక్షల దాకా, వీరి శాసనమే శాసనంగా సాగుతోంది. ఇలా సమస్యలు జరగడంలో చాలా ప్రమాదాలు వున్నాయి. విశ్వవిద్యాలయాలు స్వతంత్రతను కోల్పోయి, ఒక ఒక బళ్ళగాడి ప్రకారం నడవవలసి వుంటూ వుంటుంది. విద్య ఒకే ఒక, పనికిమాలిన మట్టంలో పడిపోతుంది. అందువల్ల విశ్వవిద్యాలయాధికారులకు, అన్ని విషయాలలోను తగినంత స్వాతంత్ర్యం వుండాలి" అన్నారు.

ఈ సందర్భంలో డా॥ మొదలియారు, బ్రిటిష్ విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘం అధ్యక్షుడుగా పనిచేసిన సర్ వాల్టర్ మాబర్లీ భావాలను, లార్డ్ ఆట్లీ ఉపన్యాసాలను ఉట్టంకించారు. విశ్వవిద్యాలయాలకు ధనసహాయం చేస్తున్నంత మాత్రంచేత, ప్రభుత్వం, ఆ విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలని ఎక్కడా లేదని సర్ మాబర్లీ, లార్డ్ ఆట్లీ వెల్లడించిన భావాలను డా॥ మొదలియార్ ఆమోదించి, మెచ్చుకున్నారు. లార్డ్ ఆట్లీ ప్రసంగ భాగాలలో కమ్యూనిష్టు దేశాలనుగురించిన విమర్శగూడా కొంత వుంది. ఆ భాగాలుగూడా డా॥ మొదలియార్ ఉట్టంకించిన విషయాలలో వున్నాయి. అవి ఆలోచన అడుపుకు సంబంధించిన భాగాలు.

విద్యా వ్యాసంగేతర కార్యక్రమాల ప్రమాదం

విశ్వవిద్యాలయాలలోను, ఇతర విద్యాసంస్థలలోను, విద్యార్థి సంఘాల ఏర్పాట్లు, విద్యావ్యాసంగేతర కార్యకలాపాలు(ఆటలపోటీలు,సాంస్కృతిక కార్యకలాపాలు) మొదలైన అంశాలు గూడా డా॥ మొదలియార్ విమర్శకు గురియైనాయి. ఈ విద్యార్థిసంఘాలవల్ల, విద్యావ్యాసంగేతరకార్యకలాపాలవల్ల విద్యార్థులలో క్రమశిక్షణ, అధ్యయన పరాయణ భావము, దెబ్బతింటున్నాయని, విద్యార్థుల శ్రేయస్సుకుగూడా ఇవి అనుకూలంగా వుండటం లేదని ఆయన అన్నారు. విద్యావ్యాసంగేతర కార్యక్రమాలు మంచివే అయినా, అందువల్ల విద్యార్థులకు వాటిల్లుతున్న, ప్రమాదాలను ఆయన ఇట్లా వివరించారు. (1) విద్యార్థికి అతని విధ్యుక్తధర్మంలో అలసత్వం ఏర్పడుతోంది. (2) అధికకాలం అతను వీటికోసం వ్యయంచేస్తూ, చదువు పాడుచేసుకుంటున్నాడు. అందువల్ల ఈ కార్యక్రమాలను సెలవుదినాల్లో ఏర్పాటు చేసే భాగంటుందని డా॥ మొదలియార్ సూచించారు.

రాజకీయ పక్షాలు కలిగిస్తున్న అనర్థం

విద్యార్థి సంఘాలు, రాజకీయ పక్షాలనుగూర్చి మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో, మంచి పౌరులను తయారు చెయ్యవలసివున్న విశ్వవిద్యాలయాల బాధ్యతలకు అవరోధాలు కల్గుతున్నాయని డా॥ మొదలియార్ విమర్శించారు. "విద్యార్థులలో, దేశంలో ఎన్ని రాజకీయ పక్షాలువుంటే, అన్ని సంఘాలు ఏర్పడుతున్నాయి. ఈ పద్ధతిని తెగనాడుతున్న పెద్దలు కొందరు వున్నా, వారికి వారిపక్షం క్రింద కట్టుబడిన విద్యార్థి సంఘాలు మంచి స్నాతకోపన్యాస ప్రారంభంలో దక్షిణాది విశ్వవిద్యాలయాల పుట్టూపూర్వోత్తరాలను వివరిస్తూ ఇవి అన్నీ మద్రాసు విశ్వవిద్యాలయంలోంచి పుట్టాయని, మద్రాసు విశ్వవిద్యాలయం క్రింద వున్న కళాశాలలో ప్రతిఒక్క దక్షిణాది విశ్వవిద్యాలయం తలెత్తుతూ వచ్చిందని డా॥ మొదలియార్ వివరించారు. 1916 లో మైసూరు విశ్వవిద్యాలయము, ఆతర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయము, ఆంధ్ర విశ్వవిద్యాలయము, అన్నామలై విశ్వవిద్యా

(4 వ పుట చూడుడు)

రు. 48 లక్షలతో విశ్వవిద్యాలయ అభివృద్ధి

పథకాలు వెంటనే ఆమోదించాలని శ్రీ గోవిందరాజుల నాయుడు విజ్ఞప్తి

తిరుపతి, ఫిబ్రవరి 14: "శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అభివృద్ధికి ద్వితీయప్రణాళికా కాలంలో ఇంకా మిగిలివున్న భాగంలో అమలుజరపడానికి రు. 45 లక్షలకు పథకాలు సిద్ధంగా వున్నాయి. గ్రాంట్ల సంఘం వీటిల్లో ఏవి ఆమోదించగలదో వెంటనే తెలియజేయాలి. వారు గనుక నా ప్రతిపాదనలు ఆమోదిస్తే ఈ ఖర్చులో మూడింట రెండు వంతులు గ్రాంటుగా లభిస్తుంది. విశ్వవిద్యాలయం తరఫున ఖర్చులో మిగిలిన వాటా చెల్లించడానికి సిద్ధంగానే వున్నాం" అని శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు నూతన ఛాన్సెలరుకు, ముఖ్యమంత్రికి, పూర్వవిద్యార్థులకు, స్వాగతమిస్తూ చెప్పారు. ఇంకా ఇలా అన్నారు.

వైస్ చాన్సలర్
శ్రీ గోవిందరాజులు నాయుడు.

"ప్రతిభాశాలి శ్రీ మొదలియార్ స్నాతకోపన్యాస మివ్వడం సంతోషకరమైన విషయం. విశ్వవిద్యాలయాల వ్యవహారాలు గురించి వారు ఏదయినా తెలుసుంటే అందుకు కారణము శ్రీ మొదలియార్తో వారుగల పరిచయాలే. అరవసారి ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారంటే విద్యారంగంలో, విశ్వవిద్యాలయ నిర్వహణలో వారికుగల అనుభవం, ప్రజ్ఞావిశేషాలు అపారమని తెలుస్తున్నది."

"ఈ విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సెలరు వివిధ విశ్వవిద్యాలయాలతో చిరకాలం పరిచయము కలిగి వున్నవారు. విద్యామంత్రిగా గాక విశ్వవిద్యాలయ రంగంలో కూడా వారికి ప్రత్యేకస్థానమున్నది."

"డిగ్రీలు పుచ్చుకోవడానికి వచ్చిన విద్యార్థులపై విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ, అభివృద్ధి, ఆధారపడివుంటాయి. వ్యక్తుల సామర్థ్యంతో పాటు ఆర్థిక స్థితిగతులపై కూడా విద్యాసంస్థలు ఆధారపడి ఉంటాయి. వదలి వెడుతున్న కళాశాలలతో సంబంధం పోగొట్టుకోవద్దని,అన్నివిధాల తగు ప్రోత్సాహమివ్వాలని కోరుతున్నాను."

ఇంతవరకు జరిగిన అభివృద్ధి

"ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించి వివరించవలసి వున్నది. ఇతర విశ్వవిద్యాలయాలతోపాటేగా మనం కూడా ప్రీ-యూనివర్శిటీ తరగతి ప్రవేశపెట్టాం. వచ్చే ఏడాదినుంచి మూడేండ్ల డిగ్రీ కోర్సులో శిక్షణ ప్రారంభమవుతుంది. విశ్వవిద్యాలయ కళాశాలకు సంబంధించినంతవరకు మూడేండ్ల ఆనర్సు కోర్సు రద్దుచేసి దాని స్థానే రెండేండ్ల పోస్టు-గ్రాడ్యుయేటు కోర్సు ప్రవేశపెడుతున్నాం. కొంచెం నెమ్మదిగానే అడుగు వేస్తున్నాం. క్రొత్త కోర్సుల ప్రారంభం సంగతి కూడా అలాగే వున్నది. 1954 లో ఒక కళాశాలలో ఒకేసారి ఆరు ఆనర్సు కోర్సులు ప్రవేశపెట్టాం. ఈ కోర్సులను సుస్థిరం చేసుకుని, సమర్థులైన అధ్యాపకులను రప్పించుకుని, భవనాలు, సామగ్రి, ఏర్పరచుకోవాలి. అప్పుడు విస్తరణ సంగతి ఆలోచించుదాం. గ్రాంట్ల సంఘం, రాష్ట్రప్రభుత్వం, ఉదారవైఖరితోనే అవలంబిస్తున్నాయి. గ్రాంట్ల సంఘం మొదట భవనాలు, రెండు లేబరటరీలు, ఒక గ్రంథాలయం, వీటికి సంబంధించిన పథకాలను ఆమోదించింది. సుమారు రు 25 లక్షలు గ్రాంటు ఇస్తామని వాగ్దానం చేశారు. తిరువారపుస్తకాలు పరికరాలకు, అదనంగా సంతోషకరమైన చేశారు. ప్రణాళికా కాలానికి రాష్ట్ర ప్రభుత్వం రు 38 లక్షలు కేటాయించింది. వినోదమందిరం, లేబరటరీ తర్కుపుపు, నిర్మాణానికి ప్రత్యేక గ్రాంటు లభించాయి."

"ప్రణాళికాలం మిగులుభాగానికి రు 45 లక్షలు ఖర్చు కాగల పథకాలు రూపొందించాం. వీటిని పరిశీలించాలని గ్రాంట్లసంఘంవారిని కోరాము. వారు ఆమోదిస్తే అందులో మూడింట రెండు వంతులు గ్రాంటుగా ఇస్తారు. విశ్వవిద్యాలయం ఏర్పడటానికి తిరుమలై తిరుపతిదేవస్థానంవారు చాలా పెద్ద విరాళమే ఇచ్చారు. ఈభవనాలుబారిని ఇదిగాక ప్రారంభఖర్చులక్రింద రు 6½ లక్షలిచ్చారు. పాలీటెక్నిక్ గ్రాంటుగా రు 2½ లక్షలు మంజూరు చేశారు. ప్రాచ్యభాషాపరిశోధనాసంస్థను మనకు బదలాయించారు. దాని నిర్వహణకు రు 625 వేలు ఇచ్చారు. గ్రాంట్లసంఘానికిపంపిన ప్రతిపాదనలలో ప్రాచ్యవిద్యాసంస్థ అభివృద్ధిగురించిన సూచన ఒకటున్నది. దానిని భారతీయ భాషల పరిశోధనా విభాగంగా మార్చే తలంపు ఉన్నది. అయితే ఏసూచనలు ఆమోదిస్తారో నేను ఖచ్చితంగా చెప్పలేను. అయితే ఖర్చులో మనవంతు చెల్లించడానికి మనం సిద్ధంగానే వున్నాం. కనుక ఏపథకాలు ఆమోదిస్తారో వెంటనే తెలియజేయకపోవడం మన దురదృష్టం కాగలదు."

ఈ డబ్బు, పథకాలు సంగతి అలా వుంచండి. విశ్వవిద్యాలయ కళాశాల నిర్వహణకు అనుభవజ్ఞులైనవారిని నియమించుకున్నాం. విద్యార్థులు,

(4 వ పుట చూడుడు)

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అభ్యుదయం

ఆంధ్రరాష్ట్ర శ్రీకంఠంటూరిప్రకాశం పంతుల రాష్ట్రంలో ఏలుబడి జరిగిస్తున్నకాలంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఆంధ్రరాష్ట్రం వచ్చిన అనంతరం ఒక్కసంవత్సరంలో జన్మించింది. అంటే 1954 లో జన్మించింది. రాయలసీమ ప్రజలు తీవ్రకాంక్షగానో, పెట్టుకున్న కోర్కె, ఇబ్బందులకు ఇట్లా ఫలించింది. అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోవున్న అన్ని కళాశాలలను ఈ విశ్వవిద్యాలయం అధికారం క్రిందకు తెచ్చి, దీన్ని ఏర్పాటుచేశారు. ఈపని అంతా జరిగేటప్పటికి, రెండుసంవత్సరాలు పట్టింది.

1955-56 లో విశ్వవిద్యాలయ కళాశాల అంటూ ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వరా కళాశాలా భవనాల్లో దీని తాలూకు తరగతులు పని ప్రారంభించారు. మొదటి సంవత్సరంలో ఆనర్సు తరగతులు, ఆ పాఠ్యవిషయాలతో మొదలైనాయి. ఇవిగాక మూడు లు పరీక్షాతరగతులుగూడా వున్నాయి. ఇంటరు, బి. కాం, తరగతులను పేరేటోటికి మార్చారు. ఆ తరగతులను జేవస్థానం భవనాలలో పెట్టి, శ్రీ వెంకటేశ్వరా కళాశాలలో తరగతులుగా నడుపుతున్నారు.

పరిశోధనాలయాలు

విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘం సహాయంతో రెండు లేబరటరీలు తెల ఎత్తుతున్నాయి. ఇందులో ఒకటి వక్షుతి శాస్త్ర విజ్ఞాన పరిశోధనకు సంబంధించింది. రెండోది కణార్థ విజ్ఞాన శాస్త్ర పరిశోధనకు సంబంధించింది. ఈ రెండూ పూర్తికావడానికి రు 22 లక్షలు ఖర్చవుతుందనీ అంచనా వేశారు. ఇదికాక ఇంకో రు 6½ లక్షలు పెట్టి శాస్త్రీయపరికరాలు ఉపకరణాలు తెప్పించవలసివుకున్నారు. ఇదంతా పూర్తి అయిన తర్వాత, ఈ విశ్వవిద్యాలయంలో మూడు శాస్త్రాలలో తరగతులు ప్రారంభమౌతాయి.

ఈ విశ్వవిద్యాలయం పరంగా పుస్తకభాండాగారాన్ని ఒక దాన్ని నెలకొల్పి, దాని భవనాలను నిర్మించడానికి రు 9 లక్షలు ఖర్చు పెట్టారు. ఇందులో రు 1 లక్ష 25 వేలు పెట్టి పుస్తకాలు తెప్పిస్తున్నారు.

విశ్వవిద్యాలయ నిర్మాణానికైన ఖర్చు

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికిగాను రు 124 1955-56 రూ 8½ లక్షలు అవసరపడి విశ్వవిద్యాలయం అధికారభవనం లక్షల 35 వేలు పెట్టుబడి ఖర్చులు అవుతాయని ముందుఅంచనాలువేశారు. ఈ మొత్తాన్ని రెండుసంవత్సరాల లోగా ఖర్చు పెట్టాలనీ, మొదటి సంవత్సరంలో రు 10 లక్షల 88 వేలతో మొదలుపెట్టి, క్రమంగా సంవత్సరం సంవత్సరానికి ఆ ఖర్చును పెంచుతూ, ఐదోసంవత్సరంలో రు 21 లక్షల 81 వేలు ఖర్చుపెట్టాలని అనుకున్నారు. విశ్వవిద్యాలయం నిర్మాణానికి ఇట్లా ఇంతఖర్చుపెట్టేశా, దానిమీద వచ్చే వడ్డీమానములేక ప్రతిఫలమూ ఆశించేవుండేదు. విశ్వవిద్యాలయ నిర్మాణకాలం 5 సంవత్సరాలోను, మిగిలిన సంవత్సరాల సంగతి వదిలివేసినా, ఐదోసంవత్సరంలోగూడా, ప్రభుత్వం ఇచ్చేదిగాక, ఇరిరత్రా వచ్చే ఆదాయము, లేక ప్రతిఫలము, 2 లక్షల 5 వేలకు మించివుండదని అంచనాలవల్ల తేలింది.

మొదటి చాన్సలర్
శ్రీ కోకా సుబ్బారావు.

ధనసహాయ సంఘ ప్రతినిధుల సిఫార్సులు

ఈ పరిస్థితులలో విశ్వవిద్యాలయ గ్రాంటుల సంఘంవారు తమ ప్రతినిధులను పంపించారు. వారు సంగతి సందర్భాలను పరిశీలించి తమ సిఫార్సులు వారికి అందజేశారు. అవి ఇట్లా వున్నాయి: విశ్వవిద్యాలయం ఖర్చులో అనావర్తన్యయం 25 లక్షల 70 వేలు గ్రాంటులసంఘం భరిస్తుంది. ఇది మొత్తం అనావర్తన్యయంలో 2/3 వంతులు. మిగిలిన 1/3 వంతుల ఖర్చును రాష్ట్రప్రభుత్వమా, లేక, విశ్వవిద్యాలయమో, లేక రెండూకలిసో, భరించాలి. లేబరటరీ భవనాలకు 22,00,000/-లు; భాండాగారం-రు 8,50,000/-లు; శాస్త్రీపకరణాలు రు 6,50,000/-లు; పుస్తకాలు, పత్రికలు—రు 1,25,000/-లు;

రాష్ట్రప్రభుత్వ సహాయం

విశ్వవిద్యాలయాన్ని స్థాపించినప్పుడు రాష్ట్రప్రభుత్వం వారు ఖర్చులకు గాను రు 7½ లక్షలు ఇస్తామని హామీ చేశారు. ఇందులో 4 లక్షలు అదనపు కోర్సులు ప్రవేశపెట్టేసరికి వున్నక్రింద ఇచ్చామన్నారు. ఆ తర్వాత తీసుకుపోయారు. ఇన్ని అనుసరించి విశ్వవిద్యాలయం అధికారభవనం తోషకాన్ని మంజూరు చేశారు. కానీ సభ బడ్జెటును ఆమోదించే సమయంలో విశ్వవిద్యాలయ అభివృద్ధి పథకాలకు మరో 7½ లక్షల రూపాయల పారితోషికం మంజూరైంది.

దేవస్థానం ఇచ్చినది

ఈ విశ్వవిద్యాలయం పోషణకుగాను, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ చటంలోని 57 (2) సెక్షను ప్రకారం తిరుపతి దేవస్థానంవారు రూ 2½ లక్షలు ఇవ్వాలి. తర్వాత దీన్ని ఆ దేవస్థానం వారు రు 8 లక్షలకు పెంచారు. ఈ దేవస్థానం ఇంతవరకు రూ 6½ లక్షలు అనావర్తన్యాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించుకున్నారు. పైగా, వారు స్థాపించిన కళాశాల భవనాలను వాటిని, విశ్వవిద్యాలయం పరంచేశారు. ఈ భవనాల ఖరీదు దాదాపు రూ 40 లక్షలు పైచిలుకు వుంటుంది.

భవనాలు, నీటిసౌకర్యం

విశ్వవిద్యాలయ భవన నిర్మాణాన్ని పర్యవేక్షించుకొని, విశ్వవిద్యాలయాధికారులు ఆ భవనాలను ఆక్రమించుకొన్న ఒక దాన్ని విశ్వవిద్యాలయం అధికారభవనం మీదిఅంతస్తు లేచింది. ఇందులోనే ఇప్పుడు విశ్వవిద్యాలయాధికారుల సమావేశాలు జరుగుతున్నాయి.

విశ్వవిద్యాలయంలో మంచినీటి వసతులను కల్పించడంకోసం రాష్ట్రప్రభుత్వం ఉదారంగా సహాయం చేస్తాంది. ఇప్పుడు ఇందులో పనిచేసే ఉద్యోగస్తులకు వారికి ఇళ్ళుకట్టడం ప్రారంభమైంది. ఈ పని అంతా ఒక 90 ఎకరాల భూమిలో సాగుతోంది.

విశ్వవిద్యాలయ భవననిర్మాణ కార్యక్రమంలో ప్రధానమైన పద్దులు:—

(1) పైన్సు భవనాలు—రు. 86,60,000.

(2) ఆర్సు భవనాలు—రు. 21,00,000.

(3) విద్యార్థి సంక్షేమం—రు. 6000.

(4) పరిపాలన—రు. 5,00,000.

(5) ఉపాధ్యాయ సంక్షేమం—రు. 250000.

(6) హాస్టళ్ళు—రు. 14,50,000.

(7) ఇళ్ళు—రు. 16,75,000.

ఈ చిట్టాపద్దులో ఆదనపు హాస్టళ్ళు, విద్యార్థులకు నౌకర్యాలు, ఆటస్థలాలు, ఫలహారశాలలు, విశ్రాంతి మందిరం, ఆస్పత్రి మొదలైనవి అన్నీ వున్నాయి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పడ్డప్పుడు, చట్టం, హైకోర్టుప్రధాన న్యాయమూర్తిని, విశ్వవిద్యాలయం అధ్యక్షుణ్ణి చేసింది. కాని తర్వాత దాన్ని సవరించి, గవర్నర్నే అధ్యక్షుడుగా విశ్వవిద్యాలయం చేశారు.

విశ్వవిద్యాలయం ప్రథమ సెనెట్ సమావేశాన్ని రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ప్రారంభించేశారు. 1955 నవంబరు 12వ ఆ ప్రారంభోత్సవం జరిగింది. మొదటి రెండు సంవత్సరాలు ఈ విశ్వవిద్యాలయం ఏకాంగి విశ్వవిద్యాలయంగా నడిచింది. తర్వాత 1956లో దీనికి బృందస్థితి సమకూరింది. 1957-58 నుంచి దీని అధికారంలో వున్న అన్ని కళాశాలల్లోను శ్రీయూనివర్సిటీ తరగతులు ప్రారంభమైనాయి.

శ్రీ వెంకటేశ్వరా ప్రాచ్య విజ్ఞాన పరిషత్తు యజమాన్యాన్ని ఇప్పుడు ఈ విశ్వవిద్యాలయమే వహిస్తోంది. 1956 నవంబరు 1 దాకా ఈ పరిషత్తు తిరుపతి దేవస్థానం క్రిందవుంది. ఆ రోజున ఈ విశ్వవిద్యాలయం క్రిందకు మారింది.

1957లో ఈ విశ్వవిద్యాలయంలో బి. ఏ. పైనలు ఆనర్సు, బి. ఎస్. సి. ఫైనలు ఆనర్సు, తరగతులు ప్రారంభమైనాయి.

వసంత కుసుమాకర మాత్రలు

ఈ మాత్రలు అతిమూత్రము, మధుమేహం అన్ని రకముల కుసుమ వ్యాధులు, గర్భాశయ దోషములు, గుండెదడ వగైరా వ్యాధులను పోగొట్టి శరీర మునకు దివ్యమైన శక్తినిచ్చు ఔషధరాజము.

60 మాత్రలు — రు. 15-00

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు
రాజమండ్రి

ఆంధ్రా యూనివర్శిటీ

సర్టిఫికేట్లు

1957 సెప్టంబరు మెట్రిక్యులేషన్, ఇంటర్మీడియట్ పరీక్షలందు ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికేట్లకై దరఖాస్తులను పంపుకొనుటకు ఆఖరు తేది 18-4-1958. పాస్ సర్టిఫికేట్లుకై పంపు ప్రతి దరఖాస్తు పైంట క్రమముగా ఐడెంటిఫికేషన్ సర్టిఫికేట్లు న్నూ, రు 8/- లు చెలించి పొందిన చలానాయు జతపర్చి పంపవలెను. అభ్యర్థులు తమ దరఖాస్తులను సరాసరిగా పంపిన యెడల అంగీకరింపబడవు. పైన తెలిపిన తేదీ కితరువాతి దరఖాస్తులు పంపిన అటి దరఖాస్తులకు రు 10/- ఫీజు వసూలు చేయబడును. పాస్ సర్టిఫికేట్లు 15-6-58 తరువాత అభ్యర్థులను గుర్తింపు వ్యక్తి లేక వ్యక్తులద్వారా జారీచేయబడును.

(అర్థరుతో) కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు
ఆంధ్రా యూనివర్శిటీ ఆఫీసు,
వాల్తేరు. 10-2-58.

తిరుగుప్రయాణంలో కలకత్తాకు మాక్మిలన్ రాక

కలకత్తా, ఫిబ్రవరి 13: కామన్వెల్త్ పర్యటన ముగించుకొని స్వదేశానికి వెడుతూ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ సింగపూర్ నుండి ఇక్కడికు వచ్చారు. విమానాశ్రయంలో ఒకగంట సేపు ఉండి, కరాచీకి బయలుదేరారు. సింగపూర్ లో నిన్న నే పత్రికా ప్రతినిధులతో మాట్లాడినందున ఇక్కడ తరిగి మాట్లాడేందుకు శ్రీ మాక్మిలన్ అంగీకరించలేదు. విమానాశ్రయంలో శ్రీ మాక్మిలన్ దంపతులు దిగెసరికి భారతి, వియత్నాం రిపబ్లిక్ పతాకలు విసురుతున్నాయ్. వియత్నాం అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్‌కు స్వాగతం ఇచ్చిన వప్పుడు ఈ పతాకలను విసర వేశారు. పశ్చిమ బెంగాల్ ఆంతరంగికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సురిత్, కలకత్తాలోని బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనరు శ్రీ బిషప్ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

దక్షిణ రైల్వే, టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, విజయవాడవారు, యీ క్రింద నిర్దేశించిన 16 అయిటముల పనులలో 1 నుండి 15 వరకు 10-3-58 మధ్యాహ్నం 12 గంటలకు మించకుండాను, 16 వ అయిటమునకు 1-3-58 మ॥ 12 గంటలకు మించకుండాను, సీలువేసిన లంప్ సం కమ్ పర్సంటేజి మరియు రేటు టెండర్లు కోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము.	పని సుమారు విలువ	చెల్లించవలసిన బయానా సొమ్ము
		రు.	రు.
1.	విట్రగుంట-సిబ్బందికి 1వ టైపు యిండ్లు-కడపరాతి పైకప్పుతో 51 యూనిట్లు కట్టుట.	82,030	2,461
2.	నిడదవోలు-పర్వాపూరు బ్రాంచి-మైలు 378/18-19 నుండి 378/18-19 వరకు మెట్టం మైళ్లు పొడుగున తిరుగా రైలు కమ్మలు వేయుటకు 2॥ కంకర 3,16,000 ఘ॥ అ 1॥ కంకర 9,000 ఘ॥ అ॥ నిడదవోలు యార్డులో సప్లయి చేయుటకు	1,25,800	8,759
3.	కాకినాడ రేవు-విజయవాడ డివిజన్-రైలు కార్లను నిలబెట్టుటకు అడపదడగా సైడింగులు యేర్పాటు	31,985	960
4.	విజయవాడ డివిజన్-విట్రగుంట సెక్షన్‌లో 118/6 నుండి 155/6 మైళ్ళవరకు 22.9 మైళ్ళ పొడుగునా తక్కువగానున్న రాతి కంకర భర్తీచేయుటకు 1½॥ గట్టి రాతి కంకరను, రైలుమార్గం పొడుగునా సప్లయి చేయుటకు-పరిమాణం 8,48,000 ఘ॥ అ.	1,99,000	5,970
5.	విజయవాడ డివిజన్-వర్షర్ల వద్ద కంకర నిల్వలు యేర్పాటుచేయుటకు అవసర మైన భూమి, రైల్వే భూములకు వెలుపల సప్లయిచేయుట పరిమాణం 0 ఘ॥ అ.	11,000	880
6.	బెల్లంకొండ స్టేషన్ యార్డునుండి 2॥ నుండి గట్టిరాతి కంకర పోసుచేసి రైలు కట్టుట-పరిమాణం 8 లక్షల ఘ॥ అ॥	72,000	2,160
7.	పామర్రు పోట - కాకినాడ - 895/19-20 నుండి 400/18 వరకు రైలు కమ్మలు తిరుగా వేయుటకు 2॥ పల్లరాతి కంకర రైలుమార్గం పొడుగునా సప్లయి చేయుట-పరిమాణం-3,21,000 ఘ॥ అ॥	1,67,089	5,012
8.	నుజ్రాను - విజయవాడ-97/17 నుండి 117/20 మైళ్ళ మధ్య మరల రైలుకమ్ములు వేయుటకు రైలుమార్గం వెంట 1½॥ మరియు 2॥ గట్టిరాతి కంకర సప్లయి చేయుటకు పరిమాణం: 1½॥ 2,25,000 ఘ॥ అ. 2॥ 3,55,000 ఘ॥ అ.	1,47,552	4,426
9.	విజయవాడ-సిబ్బందికి II వ టైపు యిండ్లు 20 సాధారణరకం; III వ టైపువి 2 యూనిట్లు. (డాబాగలవి) కట్టుటకు	1,00,326	3,009
10.	విజయవాడ-సిబ్బందికి I వ టైపు యిండ్లు 24 యూనిట్లు (డాబాగలవి) విజయవాడ ప్రాంతంలో కట్టుటకు	59,417	1,782
11.	విజయవాడ-సత్యనారాయణపురం ప్రాంతములో-సిబ్బందికి I వ టైపు (డాబాగలవి) యిండ్లు 42 యూనిట్లు కట్టుటకు	1,04,482	3,134
12.	నుజ్జవర్తి పోట్లు ప్లాటుఫారం మరామతులకు రైల్వే భూములకు వెలుపలనుండు భూములనుండి మట్టి సప్లయిచేయుటకు-పరిమాణం. 76,720 ఘ॥ అ॥	7,672	230
13.	గట్టి కంకర 425/0 నుండి 430/0 మైలు మధ్య రైలు మార్గం పొడుగునా సప్లయి చేయుటకు—పరిమాణం 250 లక్షల ఘ॥ అ॥	50,000	1,500
14.	395/0 నుండి 398/0 మైలు వరకు రైలు మార్గం వెంట 1½॥ పరిమాణం రాతి కంకర సప్లయి చేయుటకు-పరిమాణం. 1.50 లక్షల ఘ॥ అ॥	36,300	1,089
15.	401/0 నుండి 404/16 మైలువరకు రైలు మార్గం పొడుగునా 1½॥ పరిమాణం రాతి కంకర సప్లయి చేయుటకు-పరిమాణం: 1.50 లక్షల ఘ॥ అ॥	36,300	1,089
16.	విజయవాడ డివిజన్-విజయవాడలో నిలఫీసర్ల బంగళాలకు వాటరింగు, ఫ్లష్ అవుట్ యేర్పాట్లు చేయుట	21,411	642

(1) 1 నుండి 15 అయిటకు టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేది..... 5-3-58 మ॥ 3 గంటలు
16 వ అయిటకు టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేది..... 24-2-58 మ॥ 3 గంటలు

(2) చీఫ్ క్యాషియర్ నుజ్రాను లేక డివిజనల్ పే-మాస్టర్ విజయవాడ వారిచే 1 నుండి 15 అయిటములకు బయానా సొమ్ము చెల్లించి కొనుటకు ఆఖరు తేది..... 7-3-58 మ॥ 12 గంటలు
Do 16 వ అయిటమునకు..... 26-2-58 మ॥ 12 గంటలు

(3) ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు..... రు. 10/-
(టెండరు ఫారములకు చెల్లించిన సొమ్ము తిరుగ రాదు.)

(4) కావలసిన యితర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు, "వర్క్స్ బ్రాంచి", విజయవాడవారి ఆఫీసునుండి పొందవలెను.

నెల్లూరు జిల్లాలోని కరువు ప్రాంతాలు

ప్రజలకు పనులు కల్పించాలని వినతి

నెల్లూరు, ఫిబ్రవరి: 9 ఈసంవత్సరం వర్షాభావంవల్ల దర్శి, పొదిలి, కనిగిరి, ఆత్మకూరు, కావలి తాలూకాలలోని కొన్నిఫిర్కాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయనీ, ఈప్రాంతాలలోని ప్రజలుజీవనోపాధి లేక ఇతర చోట్లకు వలసవెడుతున్నారనీ, ఈపరిస్థితులలో ప్రభుత్వం కరువుపనులు ప్రారంభించి వారికి సహాయపడాలనీ, జిల్లాకాంగ్రెసు కార్యవర్గం 6 వ తేదిన సమావేశమై విజ్ఞప్తిచేసింది.

కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రాంతంలోని ధాన్యాలకి నిర్ణయించిన ధరలు రైతులకు సంతృప్తికరంగా లేనందున, అధిక ఆహారోత్పత్తికోసం జరుగుతున్న కృషి కుంటుపడవచ్చునని, అందువల 1957 అక్టోబరు మాసంలో ఉన్న ధరలను నిర్ణయించాలనీ కార్యవర్గం అర్థించింది.

సమావేశ ప్రారంభంలో మహనీయులను సాంబమూర్తి మృతికీ, శ్రీమతి నక్కారంగ నాయకమ్మ మృతికీ సంతాపం ప్రకటిస్తూ తీర్మానించడమైనది.

జిల్లాకాంగ్రెసు సంఘానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు. శ్రీయుతులు వి. నాయుడు డి. కామతయ్య, జి. లక్ష్మయ్య, మహమ్మద్, జాక్ ఆలీ, వి. పెంచలయ్య, ఎం. రామిరెడ్డి శ్రీమతులు కె. రుక్మిణమ్మ, పి. శ్రీదేవమ్మ.

పరిపాలనలో అనధికారుల జోక్యం

రెవెన్యూ బోర్డు సభ్యుని హెచ్చరిక

పొన్నూరు, ఫిబ్రవరి 10: దైనందిన పరిపాలనా వ్యవహారాలలో అనధికారులు జోక్యంలిగించు కున్నట్లయితే ప్రజలకు కావలసినపనులు సాఫీగానెరవేరవని రివెన్యూబోర్డు సభ్యుడు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడవేర్పాటైన ఒకబహిరంగసభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

పొదుపుఉద్యమ ప్రచారంకోసం శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తుతంజిల్లాలో పర్యటిస్తూ నిన్న ఇక్కడకువచ్చారు. స్థానిక ప్రభుత్వోద్యోగులు బహిరంగసభ ఏర్పాటుచేశారు. పంగాయితీ అధ్యక్షుడు శ్రీ ఎ. శేషగిరిరావు అధ్యక్షత వహించారు. కూచవరం వాస్తవ్యుడు శ్రీ వై. సత్యనారాయణ తమ గ్రామ పరిస్థితులను వివరిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యానికి వినతిపత్రం సమర్పించారు.

శ్రీసుబ్రహ్మణ్యంతమఉపన్యాసంలో చిన్న మొత్తాలపొదుపుపథకాన్నిగూర్చి వివరించి, ప్రజలు ఈపథకం క్రింద ప్రభుత్వానికి అవసరమైన పెట్టుబడిని లభింపచెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

బాపట్లలో

రిజర్వుబోర్డు సభ్యుడు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం పొదుపుఉద్యమ ప్రచారం కోసం 9 వ తేదీన ఇక్కడకు వచ్చారు. ఎ. బి. ఎం. ఉపాధ్యాయ శిక్షణపాఠశాలలో శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతను సభటంగింది. శ్రీ సుబ్రహ్మణ్యం తమప్రసంగంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గూర్చివివరించి, దానిని అమలుజరిపేందుకు ప్రభుత్వంతో సహకరించ వలసిందని విజ్ఞప్తి చేశారు. ఈయనవిజ్ఞప్తిని పురస్కరించుకుని పురపాలకసంఘం రు 2,000, ఎ. బి. ఎం. ఉపాధ్యాయ శిక్షణపాఠశాల ఉపాధ్యాయులు రు 4,200, శ్రీ ఎం. రామయ్య చౌదరి రు 80 వేలు విలువ చేసే పొదుపుపత్రాలను కొనగలమని వాగ్దానం చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం వెంటజిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఆర్. పాయ్, సబ్-కలెక్టరు, తదితరఉద్యోగులు వచ్చారు. (స్వ. వి.)

ఆయుధ విసర్జన సంప్రదింపులు

అమెరికా పాత్రపై వీటోన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఆయుధ విసర్జన సమస్య నేడు ముఖ్యాతి ముఖ్యమైన విషయమనీ, నిరాయుధీకరణ సంప్రదింపుల ప్రతిష్టంభనను తొలగించేందుకు సమితిలో శ్రీ లాడ్జ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని ఆశిస్తున్నానని రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ అన్నారు. శ్రీ లాడ్జ్ గౌరవార్థం సమితి వ్యవహారాలలో ఆసక్తి గల సంఘం ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాటాడుతూ శ్రీ కృష్ణమీనన్ ఈ రీతిని తెలిపారు.

వ్యవస్థాపకులు ఆశించినట్లు గా సమితి పనిచేయక పోయినా, ప్రస్తుతం ఇది అత్యంత శక్తివంతమైన సంస్థ అని శ్రీ లాడ్జ్ అన్నారు.

ఈ రోజు ఉదయం శ్రీ నెహ్రూను శ్రీ లాడ్జ్ కలిసికొని, శ్రీ ఐసెన్ హోవర్ వ్రాసిన లేఖను అందజేశారు. అనంతరం రక్షణశాఖ కార్యాలయంలో శ్రీ కృష్ణమీనన్‌ను, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డిని, ఇతర రక్షణశాఖ ఉద్యోగులను ఆయన కలిసికొన్నారు.

ఇటీవల విశాఖపట్టణంలో జరిగిన అఖిలభారత బాలవ్యాధుల చికిత్సా నిపుణుల సమావేశాన్ని రాష్ట్రమంత్రి శ్రీ మెహదీనవాజ్ ప్రారంభించారు.

విశాఖలో జరిగిన బాలవ్యాధిచికిత్సానిపుణుల సమావేశానికి ప్రముఖులు పంపిన సందేశాలను డా॥ తిరుమలరావు సభ్యులకు వినిపించారు.

ఇటీవల విశాఖలో జరిగిన అఖిలభారత బాలవ్యాధి నిపుణుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఆహ్వాన సంఘాధ్యక్షుడు డా॥ జి. ఎస్. ఎస్. మూర్తి.

వివిధప్రాంతాల్లో శిశు ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాలి

అఖిల భారత కౌమారభృత్య సమావేశం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విశేషం)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 10:— ద్వితీయ పంచవర్ష ప్రణాళికాలంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో శిశు ఆరోగ్యకేంద్రాలు స్థాపించవానికి తగిన చర్యలు జరపవలసినదని ఇక్కడ జరిగిన తొమ్మిదవ అఖిలభారత కౌమారభృత్యసమావేశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినది.

ఈ సమావేశం మూడురోజులపాటు జరిగినది. గత సాయంకాలం సమాప్తమైనది. సమావేశం విజయవంతంగా జరిగినది.

ప్రపంచంలోని శిశు వైద్యులందరికి శుభాకాంక్షలు అందచేస్తూ, 1959-60 లో భారతదేశంలో జరుగనున్న అఖిల ఆసియా శిశు వైద్యుల మహాసభలో పాల్గొనమని వారందరిని ఆహ్వానిస్తూ సమావేశం తీర్మానించినది.

1956 లో న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత వైద్యవిద్యా సమావేశం వైద్య కళాశాలల పాఠ్యక్రమంలో శిశువైద్యం పొందుపరుంచి చేసిన సూచనలను ఇంతవరకు అమలుపరచనందుకు విచారం వెలిబుచ్చుతూ, త్వరలో నే వాటిని అమలుపరచమని విశ్వవిద్యాలయాలు అన్నిటికి విజ్ఞప్తిచేయడం జరిగినది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. ఎస్. కృష్ణ ఈ సమావేశానికి, సమావేశం సందర్భంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. వైద్యరంగంలో ఒక్కొక్క శాఖలో ప్రత్యేకంగా కృషిచేసి తతిమ్మావాటిని ఉపేక్షించడంవల్ల వైద్యులవల్ల ప్రయోజనం తగ్గిపోతుందని, అన్నిశాఖలను కలిపి బోధించాలని డాక్టర్ కృష్ణా చెప్పారు.

శ్రీ ఎస్. కె. బోసు వార్షికనివేదిక సమర్పించారు.

మూడురోజులపాటుజరిగిన గోష్ఠిలో ఈ క్రింద సూచించిన వారు పాల్గొన్నారు: డాక్టర్ పి. తిరుమలరావు, డాక్టర్ ఎస్. ఎల్. శిర్మ, కురూరి టి. కె. ద్రవ్వాలా, డాక్టర్ ఎమ్. పి. మాతిపేజన్ (మాస్కో), డాక్టర్ డి. జి. రెడ్డి, డాక్టర్ పి. రాబిన్సన్ (ప్రపంచ ఆరోగ్య సంస్థ), డాక్టర్ వారిచంద్ర, డాక్టర్ ఎల్. ఎస్. ఎస్. ప్రసాద్, డాక్టర్ (శ్రీమతి) సుధీంద్రాదేవి, డాక్టర్ ఎరిక్ మార్మ్ (ప్రపంచ ఆరోగ్యసంస్థ) డాక్టర్ కె. సి. చౌదరి. ప్రొఫెసర్ ఎస్. పూడల్ ఓ డి పోవా (రష్యా), డాక్టర్ టి. కనకరాజు, శ్రీమతి ఎ. చౌదరి, డాక్టర్ డి. కె. రెడ్డి, డాక్టర్ డి. కె. బసు, డాక్టర్ ఎస్. కె. బోస్, డాక్టర్ బ్రహ్మానందం, డాక్టర్ (కమారి) ఇ. మెహతా, డాక్టర్ ఎమ్. వి. ఆర్. ఆచార్యులు, డాక్టర్ ఎస్. పి. వి. రావు, డాక్టర్ ఎల్. జి. కృష్ణయ్య, డాక్టర్ పి. కోటయ్య.

సమావేశశాఖ మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ ప్రభుత్వఅతిథిగృహంలో ప్రతినిధులు అందరికి రాష్ట్రప్రభుత్వం తరఫున విందుచేశారు. పురపాలక సంఘం తరఫున శ్రీ ఎ. వి. భాస్కరరావు విందుచేశారు. ఆహ్వాన సంఘం ఆల్పాహార విందుచేసినది. జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ డి. రామనాథ్ తేనీటి విందుచేశారు. శిశువైద్యంగురించి డాక్టర్ పి. తిరుమలరావు రచించిన ఏకాంక నాటిక ప్రదర్శించారు.

సమావేశం విజయవంతంగా జరిగినందుకు హర్షం వెలిబుచ్చుతూ రష్యా ప్రతినిధులు ముఖ్యంగా డాక్టర్ పి. తిరుమలరావు సర్వతోముఖమైన ప్రతిభను కొనియాడారు.

సమావేశం సందర్భంలో 'సావనీర్' ప్రచురించారు.

ఉయ్యూరులో కొట్లాట

23 మందికి గాయాలు

ఉయ్యూరు, ఫిబ్రవరి 12: వీరమ్మ తిరుణాల సందర్భంలో నిన్న ఒక మిఠాయి దుకాణంవద్ద విద్యార్థులకు గ్రామస్థులకు ప్రారంభమయిన తగవు చివరకు రాళ్ళు, కర్రలు, ఉపయోగించుకునే స్థితి వరకు వచ్చింది. 20 మంది విద్యార్థులకు ఒక వృద్ధురాలికి ఇద్దరు గ్రామస్థులకు, గాయాలు తగిలినట్లు తెలిసింది.

శ్రీ నీలం సంజీవరెడ్డి

మదరాసు, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ్ళ మధ్యాహ్నం విమానంలో ఇక్కడకు వచ్చి వెంటనే తిరుపతికి బయలుదేరి వెళ్ళారు. విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు కూడా ఇదే విమానంలో వచ్చి తిరుపతికి వెళ్ళారు.

ఆకాశవాణి

ఆదివారం, ఫిబ్రవరి 16

హైదరాబాదు
(411.0 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్, 7. తె. వా, 7-15 కర్ణాటక సంగీతపాఠం, 7-30 హిందూస్థానీ సంగీతపాఠం, 7-45 క. వా, 8. ఆం. వా, 8-15 హిం. వా, 8-30 సుప్రభాతం: సంస్కృత కార్యక్రమం (మద్రాసునుంచిరిలే) 8-45 లలితగాత్రి సంగీతం, 9. పిల్లలకార్యక్రమం, 9-45 వినోదకార్యక్రమం 10-15 ప్రణాళికప్రగతి: నివేదిక, 10-20 గీతావళి, 10-30 పి. నాగరాజరావు: వేణువు, 11 లీలాకయూమ్ ఖానే: వేణువు.

మ॥ 12-30 చిత్రసంగీత్, 12-50 మ. వా, 1. మరాఠీలో కార్యక్రమం, 1-45 వీణ, 1-50 తె. వా, 2. శాస్త్రీయ సంగీతం, 2-15 బాలవినోదం, సెలవుల్లో: హాస్యనాటిక (మద్రాసునుంచిరిలే)

సా॥ 6. స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామసీమ 7. తె. వా, 7-15 గ్రామసీమ, 7-30 లీలాకయూమ్‌ఖానే, 8-30 ఆంధ్రోనీ మాట్యూస్: వయొలిన్, 9. ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 రసమయి, 9-45 గీతావళి, 10. డి. సరోజ. 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7 తె. వా. 7-15 ఎం. శేషరావు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 సుప్రభాతమ్: సంస్కృత కార్యక్రమం (మద్రాసు నుంచి రిలే)

మ॥ 1 ఆకాశవాణి వాద్యగోష్ఠి 1-30 ఫిల్మ్ గీతాలు 1.40 హిందీ వా. 1-50 తె. వా. 2. ఆకాశవాణి రికార్డులు 2-15 బాల వినోదం (హైదరాబాదు నుంచిరిలే) 3 సెలవుల్లో: హాస్యనాటిక (మద్రాసు నుంచిరిలే)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 వార్తా చిత్రాల సమీక్ష 7.40 సుగమ్‌సంగీత్ జి. బాబూరావు 8. చిత్రపు సత్యాదేవి, 8.30 శాస్త్రీయ సంగీత్ 8-45 ఫిల్మ్ గీతాలు 9. ఆంగ్ల వా. 9-15 సుగమ్ సంగీత్ : జి. బాబూరావు 9-30 రసమయి (హైదరాబాదు నుంచి రిలే) 9.45 శాస్త్రీయ సంగీత్, 10-చిత్రపు సత్యాదేవి, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1, మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ (తమిళం) 7 తుదిప్పాడల్ గళ్ 7-10 వాతావరణసూచన (తమిళం) 7-15 త. వా. 7-30 ఎస్. రాజం.

మ॥ 1 ఆకాశవాణి వాద్యగోష్ఠి 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 త.వా. 2-10 ఆకాశవాణి రికార్డులు 2-30 భక్తి గీతావళి 3 ఎ. నారాయణ అయ్యంగార్.

సా॥ 5-30 ఎం. ఎస్. సుందర వరదన్ 6-05 ప్రాంతీయ వార్తలు తమిళం 6.15 గానమాలిక 7-15 కె. వా. 7-30 కథా కాలక్షేపం (తమిళం) 8-30 వి. ఎస్. ముత్తుస్వామి అయ్యర్ వయొలిన్ 9 శేషారమ్ 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-50 ఎ వరె, 7 తె. వా., 7-15 పాపులర్, 8 ఆ. వా., 8-15 మలయాళరూపకం, 8-30 సుప్రభాతమ్ సంస్కృత కార్యక్రమం, 8-45 మహాశివరాత్రి: కథానిక (కన్నడం,)

(211.3, 31.28) మీటర్లు)

మ॥ 1 ఎ వరె, 1-30 ఆం. వా., 1-40 గీతికాహారం, 1-50 తె. వా., 2 వేణువు, 2-15 బాలవినోదం (హైదరాబాదు నుంచి రిలే), 3 సెలవుల్లో హాస్యనాటిక.

(211.3, 49.30 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు, 6 ఆం. వా., 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమం, 7 తె.వా. 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 సంధ్యాగానం, 7-40 సౌందరవల్లి శ్రీనివాసన్, 8-30 ఎ వరె, 9 ఆం. వా., 9-15 సమితి కార్యక్రమం (ఆంగ్ల), 9-30 రసమయి (హైదరాబాదు నుంచి రిలే), 9-45 మహారాజపురం సంతానం, 10-30 ప్రసార సమాప్తి.

శివరాత్రిపాగామహోత్సవం భక్తులకు విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 14: ప్రాకారాకలిపేటలోని బసవయ్య వీధిలో నున్న శ్రీ కపిల వినాయకాలయంలో శ్రీ కాశీవిశాలాక్షీ సమేత విశ్వనాథ స్వాములవారికి ఒక ఆకర్షణీయమైన "పాగా" ను తయారుచేసి సమర్పించాలని కన్యకలపేటలోని భక్తులు నిశ్చయించారు. శివరాత్రిరోజున ఉదయం దివ్యాలంకారాలతో కూడిన పాగాను పురవీధులలో ఊరేగించుతారు. రాత్రి 12 గంటలకు ఆలయంలో స్వాములవారికి అలంకరణార్థం గోపురశిఖరం నుండి చుట్టుతారు. భక్తులందరూ ఈ పవిత్ర కార్యమునకు సహకరించాలని భక్తజనసంఘం విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రీడారంగం

గుడివాడలో బాల్ బ్యాడ్మింటన్ పోటీ

గుడివాడ, ఫిబ్రవరి 10: బాల్ బ్యాడ్మింటన్ పోటీలలోగుడివాడ క్లబ్ జట్టు, బందరు చిన్నా స్మారక క్లబ్ జట్టును "ఫైవ్స్‌లో" ఓడించింది. శ్రీ యం. మధుసూదనరావు బహుమతులు పంచారు. శ్రీ ఎ. రామమోహనరావుకు రోలింగుకప్పు లభించింది.

బాల్ బాడ్మింటన్ పోటీలు

గుడివాడ, ఫిబ్రవరి 10: బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్సు ఈ 2 నుంచి ప్రారంభించారు. జూనియర్ ఫైవ్సులో కాకినాడ జయశ్రీ క్లబ్ ఏలూరు డి. యస్. యస్. మూర్తి పార్టనర్సును, 29-27, 29-23, 28-29, 29-26 స్కోరుతో ఓడించారు.

విజయవాడలో క్రికెట్ పోటీ

విజయవాడ, ఫిబ్రవరి 9: ఆంధ్ర జింఖానా క్లబ్ మైదానంలో జరుగుతున్న వెల్కం క్రికెట్ పోటీలలో మొదటి రౌండులో విజయా క్రికెట్ క్లబ్ (తాడేపల్లి), 106 పరుగుల తేడాతో కృష్ణా సిమెంట్స్ క్రికెట్ క్లబ్‌ను ఓడించింది. విజయా జట్టులోని చిత్తరంజనదాస్ 62 పరుగులుచేసి, కృష్ణా సిమెంట్స్ జట్టువాయకుడు 7 వికెట్లు నష్టపరచి ఔటుకాకుండా 66 పరుగులు సాధించి ప్రేక్షకుల మన్నన పొందారు.

స్కోరు:

విజయాజట్టు: 215. (కె. చిత్తరంజన్ దాస్ 62, పి. గోపాలకృష్ణ 38, యన్. రామారావు 25, శ్రీ నటరాజన్ 69 పరుగులకు 7 వికెట్లు నష్టపరిచారు.)

కృష్ణా సిమెంట్స్‌జట్టు: 109. (నటరాజన్ 66 ఔటుకాలేదు. విశ్వేశ్వరరావు 3 వికెట్లు నష్టపరిచారు.

సత్కార్య సాధనలో పార్టీ ప్రమేయాలు

వద్దని శ్రీ అల్లూరి విజ్ఞప్తి

ముంగండ, ఫిబ్రవరి 8: అఖిలభారత కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నూకలరామచంద్రారెడ్డి, సజ్జల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మంతెనవెంకటసూర్య సుబ్బారాజు వెంటరాగా నేటిఉదయంగంటిగ్రామం వచ్చారు. గ్రామపంచాయితీఅధ్యక్షులు శ్రీ ముదునూరిగంగారాజు ప్రభృతులు స్వాగతమిచ్చారు. శ్రీచేతూరివెంకట్రామరాజు పతాకాన్ని ఎగురవేశారు.

అభివృద్ధి ప్రణాళికలింద నిర్మించిన పాఠశాలభవనానికి శ్రీ అల్లూరిప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ సుబ్బరాజు పళ్ళకుల పరిచయంచేశారు. అధ్యక్షులు తమ ప్రసంగంలో ధూరివిరాశాలిచ్చి, గ్రామాభివృద్ధి కార్యక్రమములలో పాల్గొంటున్న ప్రజలనభినందించారు. పాతగన్నవరం, కోతిపేట, పుల్లేటిపుర్రు, మండల కాంగ్రెస్ సంఘాలు, గంటిగ్రామస్థులు శ్రీ అల్లూరికి స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీ అల్లూరి ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"పూర్వం రోజులలో ప్రయాణ సౌకర్యాలు లేని కారణాన, చారిలో సత్రాల అవసరము ఉండేది. ఏదాతయో కట్టించేవారు. ఈ రోజులలో వాటిఅవసరం తగ్గింది. పాఠశాలలు, ఆస్పత్రులు, గ్రంథాలయాలు, కావాలి. ప్రజలుఉదారులై వాటిని నిర్మించుకోవటంలో సహాయపడాలి. ఇటువంటి గ్రామాభివృద్ధి కార్యక్రమములలో పార్టీప్రమేయాలు ఉండకూడదు. సత్కార్యసాధనకై ప్రతిఒకరు పడుకట్టాలి.

"అనంతరం, శ్రీ యం. వి. సూర్యసుబ్బరాజు శ్రీ అల్లూరికి సత్కారం చేశారు.

మద్రాసు మార్కెటు

వెండి బంగారం ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 14:

సవరను (చిల్లరధర)	రు. 72.2
పెట్లా బంగారం (తులం)	115.8
నూపా బంగారం	రు. 118-7
వెండి దిమ్మెలు రేడి(100తు.)	191-7
వెండి చిల్లరధర (తులం)	1-9

వేరుసెనగపప్పు
(581 పౌనుల బారుకు 1-5)

కొత్తిపంట "పెద్దది"	రు. 144-0

వేరుసెనగనూనె
(500 పౌనుల బారుకు 1 5)

మద్రాసు గిడెంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రేటు	రూ 295-0

(బారుకు 1 5 రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాల పన్నులతో సహా)

కొబ్బరినూనె
(87½ పౌనుల డబ్బా)

క్వీలన్ యం. యస్.	రూ 88-50
రాజా	రూ 87-50
ఆరోస	రూ 87-00

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం
500 పౌ॥

తిరువూరు	810
సేలం లోటస్ ప్యాన్

శాంతి, సామరస్యసాధనకు పంచశీల అనుసరణీయం

అధినేతల సమావేశం జరగాలని శ్రీ నెహ్రూ, హోచిమిన్‌ల సమిష్టి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: అంతర్జాతీయ సంబంధాలలో పంచశీల సూత్రాలను అమలుపరిస్తే ఉద్రిక్త పరిస్థితి తొలగిపోయి, శాంతి, సామరస్యాలు నెలకొంటాయని ప్రధాని శ్రీ నెహ్రూ, వియత్నామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ సమిష్టిగా ఒక ప్రకటనచేశారు. ప్రశాంత సహజీవనానికి పంచశీల ప్రధానమని వీరుభయులు ఖండితంగా చెప్పారు.

భారతదేశం తమకు యిచ్చిన అపూర్వ స్వాగతానికి వియత్నాం ప్రజలపట్ల భారత ప్రజలు ప్రదర్శించిన ప్రేమ వాత్సల్యాలకు వియత్నాం అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ అభినందనలు తెలిపారు. ప్రపంచ శాంతిపట్ల భారత ప్రజల ఆసక్తిని నవభారత నిర్మాణానికి ప్రభుత్వం, ప్రజలు చేస్తున్న కృషిని డాక్టర్ హోచిమిన్ ప్రశంసించారు. భారతదేశం ప్రాచీనమ, సంప్రదాయ సిద్ధమైన సంస్కృతిని రక్షించుకుంటూ నవభారత నిర్మాణానికి కృషి చేస్తున్నదని అన్నారు.

"అంతర్జాతీయ యావనం, అణుశక్తి రంగాలలో క్షిప్రగతి విజయాలు సాధించబడిన ఈ తరుణంలో ప్రపంచ శాంతి సాధనకు మరింత ప్రాముఖ్యం ఏర్పడిందనీ, అణుశక్తి ప్రయోగాలను నిలిపి వేయడానికి, ఆయుధాల తగ్గింపుకు సాధించడానికి ప్రపంచంలోని ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించడానికి ఉన్నత స్థాయిలో సమావేశం జరగాలని నెహ్రూ, హోచిమిన్‌లు వాంఛిస్తున్నారు.

సైనిక కూటాలు అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్త పరిస్థితులను ఎక్కువ చేయడానికితోడ్పడగలవనీ, వివిధదేశాల మధ్య సామరస్యాన్ని పెంపొందించి ప్రపంచ శాంతికి తమ కాయశక్తులా కృషి చేయగలమని ఇరువురూ ప్రకటించారు.

వలస విధానం, జాతీయవిరోధుల అణిచివేతలకు ఆధునిక ప్రపంచంలో అవకాశమే లేదనీ చెపుతూ స్వాతంత్ర్యం కోసం పోరాటపడుతున్న అందరిపట్ల తమ సానుభూతిని ప్రకటించారు. పరాయి దేశాల ఆయుధసహాయంవల్ల సైనిక కూటాలు క్రొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన దేశాల ఆర్థిక సాంఘిక అభివృద్ధి కుంటుపడుతున్నది.

ఒప్పందంలోని మరికొన్ని అంశాలను సభలీకృతం చేయడానికి జాతీయ అజ్ఞాయిక సంఘం, అధ్యక్షులుగా భారతదేశం పేరు సూచించాలని వియత్నాం అధ్యక్షుడు ప్రతిపాదించారు. అంతర్జాతీయ సంఘం అజ్ఞాయిక్షిందట నియత్రణాను తిరిగి తీసుకోవడానికి దేశవ్యాప్తంగా ఎన్నికలను నిర్వహించి, దేశంలో సుస్థిరశాంతిని నెలకొల్పడానికి అంతర్జాతీయ అజ్ఞాయిక సంఘం కనీస జోక్యం లేకుండా కృషి చేయనలదని 1956 వ సంవత్సరపు జెనీవా సమావేశంలో పెట్టడించిన ఆశాభావాన్ని ఉభయులు పునరుద్ఘాటించారు. జెనీవా ఒప్పందాల మేరకు వియత్నాంలోని రెండుమండలాల మధ్య సామరస్యాన్ని పెంపొందించవలసిన అవసరాన్ని వీరిద్దరూ నొక్కి వక్కాణించారు.

కంబోడియాలో జెనీవా ఒప్పందంలోని నిబంధనలను అనులంఘిస్తి సాధించిన పర్యవసానాలను యీ సందర్భంలో లావోస్‌లో జరిగిన కృషిని ఉభయులు ప్రశంసించారు. వియత్నాం అధ్యక్షుడి రాకవల్ల పరస్పర వ్యక్తిగత చర్చలకు అవకాశం కలిగినందువా, యీ అవకాశం ఉభయదేశాలమధ్య సాంస్కృతిక, ఆర్థిక, వాణిజ్య, సంబంధాలను మరింత పటిష్టం చేయగలవనీ ఉభయులూ ప్రకటించారు.

కోయంబత్తూరు విమానప్రమాదం

లోక్‌సభలో రక్షణమంత్రి కృష్ణమేనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఈనెల 8వ తేదీన భారత విమానదళానికి చెందిన ఒక విమానం, కోయంబత్తూరు వద్ద ప్రమాదానికి లోనైన సంఘటనను గురించి రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్ లోక్‌సభలో యివాళ ఒక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో పదిమంది మరణించారు.

దేశసేవలో యీ ఉద్యోగులు తమ ప్రాణాలను త్యాగంచేశారంటూ, యిలాంటి ప్రకటనలు వారి కుటుంబీకుల వంతాపాన్ని ఉపసమింపజేయలేవనీ, అయినా ప్రభుత్వము, సభ్యత్వం చేసే సానుభూతి స్వల్పంగానైనా, పాటిఉద్యోగుల దుఃఖాన్ని తగ్గించి కొంతవరకు ఊరట కల్పిస్తుందని శ్రీ మేనన్ తెలియజేశారు.

మృతుల కుటుంబాలకు పరిహారం యిచ్చే విషయంలో, కాలయాపన జరగదని, నిబంధనల ప్రకారం వారి పరిహార పత్రాలను పరిశీలించడం జరుగుతుందని వీరన్నారు.

ధరలు, ఆహారస్థితిపై రాష్ట్రపతి సమీక్ష సరిగాలేదని విమర్శ

రాజ్యసభలో అభినందన తీర్మానానికి ప్రతిపక్షీయుల సవరణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: రాష్ట్రపతి ప్రసంగాన్నిగూర్చి రాజ్యసభలో చర్చ జరిగినప్పుడు కాంగ్రెస్‌వాదులు పెద్దగా ఉమ్మన్ను చూపలేకపోయారు. ప్రతిపక్షులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడినట్లు వున్నందుకు కాంగ్రెస్ వాదులు సంతోషాన్ని వెల్లడించారు. ప్రతిపక్షులు మాత్రం ఆహారపరిస్థితినిగూర్చి, ధరలను గూర్చి, భూమిసంస్కరణలు త్వరగా అమలుజరక్కపోవడాన్ని గూర్చి విమర్శించారు.

శ్రీ హెచ్. డి. రాజా, భీమానంస్థ వ్యవహారాలనుగూర్చి ఎత్తి, ప్రజలు కష్టపడి సంపాయించి, దాచుకుంటున్న డబ్బును పట్టావ్యాపారులను బలపరచడానికి ఉపయోగించరాదని, వాటాలను మంచివి కొనప్పుడు, వాటిల్లో డబ్బు పెట్టడం తగదని అన్నారు.

రాష్ట్రపతిని అభినందిస్తూ, శ్రీ జయ్ నారాయణ్ వ్యాస్ తీర్మానాన్ని తెచ్చారు. దానిని శ్రీమతి పుష్పలతా దాస్ బలపరిచారు. ఈ తీర్మానానికి మొత్తం ఆరు సవరణలు వచ్చాయి. శ్రీ పి. సి. భంజ్ దేవ్ మూడు సవరణలు, శ్రీ కిషన్‌చంద్ ఒక సవరణ, శ్రీ హెచ్. డి. రాజా 2 సవరణలు ప్రతిపాదించారు.

శ్రీ భంజ్ దేవ్ సవరణలో, ఆహార సమస్యనుగూర్చి రాష్ట్రపతి యథార్థ విషయాలను తమ ప్రసంగంలో వెల్లడి చేయనందుకు విచారాన్ని వెల్లడి చేశారు. శ్రీ కిషన్‌చంద్ ధరలను గూర్చి తమ సవరణలో పేర్కొన్నారు. శ్రీ రాజా, భారతదేశం ఇంకా కామన్‌వెల్తులో వుంటున్నందుకు విచారించారు. నాయజ్ కాల్వను గురించి శ్రీ నజర్ చేసిన పనిని, ఇరియన్‌ను గూర్చి ఇండోనేషియా చేస్తున్న పనిని ప్రశంసించి, మనప్రధానమంత్రి గూడా అటువంటి పనులు చేసి, భారతదేశాన్ని సర్వస్వతంత్రం చేసినప్పుడు తాను ఆయనకు నమస్కారం చేస్తానని శ్రీ రాజా అన్నారు.

శ్రీ కిషన్‌చంద్ మాట్లాడుతూ, 1957 లో దేశంలో అభివృద్ధి ఎత్తున ఏమీ సాగలేదనిఅసంతృప్తిని వ్యక్తంచేశారు. "ఆహారధాన్యాలధరలుఎంతమాత్రం తగ్గలేదు. పైగా ప్రభుత్వం పన్నుల విధానంగూడా డబ్బు పోగుపడ్డానికి అడ్డంకిగా వుంటోంది" అన్నారు.

శ్రీ గోవిందన్ నాయర్, రాష్ట్రపతి ప్రసంగంలో "తీరనిప్రశ్నలుమాత్రమే కన్పిస్తోందని, కాని అది ఎంతమాత్రం తగదని హెచ్చరించారు. అమెరికా చేస్తున్న సహాయాన్ని గూర్చి మాట్లాడుతూ, ఆదేశం రు 110 కోట్లు సహాయం చేస్తే, అందులో 80 కోట్లు వ్యక్తి స్వామికరంగానికి ఇచ్చిందని ఇటువంటి పద్ధతులు పోషిస్తే సమాజ స్థాపనకు దారి తీయవని, ఇది సాధ్యత్తు, వ్యక్తి స్వామికరంగానికి లొంగి పోవడంగా పరిణమిస్తుందని శ్రీ నాయర్ చెప్పారు.

శ్రీయుతులు విజయసింగ్, పి. కె. థామస్ అల్లురాయ్‌శాస్త్రి, జగన్నాథ్ కుప్పాలుగూడా చర్చలో పాల్గొన్నారు.

నిరాహారదీక్షలు ఖాతరుచేసేది లేదు

ప్రధానినెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: నిరాహార వ్రతాలు పట్టేవాళ్లు చచ్చినా సరే, బ్రతికినా సరే, తనకేమీ సంబంధం లేదని, తాను వారి సంగతిని గూర్చి పట్టించుకోనని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రతిపక్షుల అభ్యంతరాలను గూడా లెక్క చేయకుండాఖచ్చితంగా ప్రకటించారు.

అప్పుడు సోషలిస్టు సభ్యుడు శ్రీ బ్రజ్‌రాజ్ సింగ్ ఇల్లా అన్నారు: అయితే ఒక్క ఆంధ్ర రాష్ట్రం విషయంలో మాత్రం ఆనిరాహార దీక్షకు వీరు తలవంచారు. కాని ఇప్పుడు మాత్రం కొదంటున్నారు.

శ్రీ నెహ్రూ: ఒక తప్పుచేశామే అనుకోండి; రెండోతప్పు ఎందుకు చెయ్యాలి?

అప్పుడు సభాపతి "శాంతం శాంతం" అంటూ సభకు ఉత్తర్వు చేశారు.

ఈ ఉద్యమం పార్లమెంటులో ఇట్లా జరగడానికి కారణం ఇది ఢిల్లీ పోలీటెక్నిక్‌లో ఒక విద్యార్థి వున్నాడు. అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకుముందు ప్రధాన మంత్రిని చూడ్డానికి ప్రయత్నించాడు. ఈ విషయాన్ని పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ సభ్యుడైన శ్రీ రాం సహిగ్ సింగ్ కదిపాడు.

అప్పుడు ప్రధాన మంత్రి ఇట్లా అన్నారు. నాయింటి ముందు రోజూ ఎవరో ఒకరిద్దరు కూర్చుంటూనే వుంటారు. ఆసంగతి చూస్తుంటే నాకు ఏమిటోగా వుంటూ వుంటుంది. ఇందులో కొందరు "నిరాహారదీక్ష అనే పద్ధతి"కి దిగుతూ వుంటారు. ఈనిరాహార వ్యాపారాన్ని మనం బలపరచకూడదు.

శ్రీ వాజపేయి: (సభాపతిని ఉద్దేశించి) అయ్యా! ప్రధాన మంత్రి నిరాహారదీక్షను గూర్చి ఇప్పుడు మాట్లాడ్డంలో అర్థం ఏమన్నా వున్నదా?

ఆ అనంతరం ఉపమంత్రి డా॥ ఎం. ఎస్. దాస్, ఆపుణ్ణ వానిని గురించిన పంగతి సందర్భాలను అన్నింటిని సభ ముందు వుంచుతానని హామీ ఇచ్చారు. అంతకుముందే ఈ ఉదంతాన్ని గూర్చి కొన్ని విరామ తీర్మానాలు వచ్చాయి. ఉపమంత్రి ఆహామీ ఇచ్చిన తర్వాత సభాపతి,అతీర్మానాలనుత్రోసివేశారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

ఇతోధిక ఉత్సాహంతో రాష్ట్రాలలో అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: కుటుంబ నియంత్రణ కార్యక్రమంవిఫలమైందనే వాదాన్ని తాము అంగీకరించడంలేదనీ, ఈ విషయమై ఒక నిర్ణయానికి ఇప్పుడే రావడం సమంజసం కాదనీ లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కర్మార్కర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయలసిన బాధ్యతను ఇప్పుడధికంగా గుర్తించారనీ, రాష్ట్రప్రభుత్వాలు ఇంతోధిక ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాయనీ కూడా ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాన్ని అమలుచేయడానికి జరిగిన స్వచ్ఛంద ప్రయత్నాలు విఫలం కావడంవల్ల నిర్బంధ విధానాన్ని ప్రభుత్వం అమలు జరుగుతుందా అని లోక్‌సభలో ఒక సభ్యుడు అడిగాడు.

భారత్‌లో విదేశ పెట్టుబడి

విధానంలో మార్పు ఉండదు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18: మనదేశంలో విదేశాల పెట్టుబడిని గురించి ప్రభుత్వ విధానంలో మార్పు ఉండే అవకాశం ఏమీ కనుపించడం లేదని లోక్ సభలో శ్రీ బర్మన్ ప్రభృతుల ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి తెలిపారు.

ప్రభుత్వ విధానం సభకు తెలిసిందేనని, దానిలో ఏమైనా మార్పుఉంటే సభకు చర్చించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

తన సంవత్సరంలో విదేశాలకు వెళ్లిన భారత పారిశ్రామిక ప్రతినిధి వర్గం నివేదిక ప్రతిని భారత పారిశ్రామిక, వాణిజ్య సంఘం ప్రభుత్వానికి అందజేసిందని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ మరో ప్రశ్నకు జవాబుఇచ్చారు. వ్యక్తులకు, సంస్థలకు కొంత మేలుకలిగే టట్లుగా ప్రస్తుత పన్నుల విధానాన్ని మార్చాలనీ, వివిధ ఆర్థిక సహాయ పథకాలను పునర్నిర్మించి, పారిశ్రామిక అభివృద్ధి అవసరాల దృష్ట్యా ఆర్థికసహాయ విధానాన్ని సడలించాలనీ ఈ నివేదికలో పేర్కొన్నారు. ఇవి అన్నీ ప్రభుత్వ విధానాలకు సంబంధించినవి. విధానాలను పునర్విమర్శ చేసుకొనే సమయంలో ఈ సూచనలన్నిటినీ పరిశీలించారు.

ఈ ప్రతినిధివర్గం సాధించిన ఫలితాలను గురించి శ్రీ కృష్ణమాచారి ఇలా అన్నారు. "ప్రతినిధివర్గంలో వివారు వ్యక్తిగతంగాను, సమష్టిగాను విదేశాలలోని వ్యాపారస్థులతో పరిచయం ఏర్పడిందనుకుంటాను. ఇంతవరకు ఏమీ ఫలితం లేదు. పైగా ఇది ఇప్పుడే చెప్పడం కష్టం. ప్రస్తుతానికి కనిపిస్తున్నదల్లా బొంబాయిలోని ఒక సంస్థకు ఎగుమతి, దిగుమతుల బ్యాంకునుండి ఋణం రావడం."

తిరుపతిలో వేద పురాణ కాలక్షేపాలు

హిందీలో కూడా జరపాలని గవర్నర్ సూచన

తిరుపతి, ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేనసాచార్ శ్రీమతి లీలా సాచార్‌తో కలిసి నిన్నరాత్రి, ఈవేళ ఉదయము శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజ చేశారు.

తిరుపతి దేవస్థానం నిర్వహణాధికారి శ్రీ సి. అన్నారావు గవర్నరు దంపతులకు దేవాలయంలో ముఖ్యప్రదేశాలు చూపించారు. తరవాత శ్రీ వెంకటేశ్వరునికి అలంకరించే నగలు కూడా చూపించారు.

ఉత్సవ సమయాలలోనే కాక సామాన్య సమయాలలో కూడా వేదపురాణ ప్రసంగాలు, కాలక్షేపాలు ఏర్పాటు చెయ్యాలనీ, దేశంలో వివిధ ప్రాంతాలనించి వచ్చే యాత్రికులు ఉపయోగార్థమై ఇతర భాషలలోనే గాక సరళమైన హిందీలోకూడా ఇవి జరపాలనీ గవర్నరు దేవాలయ నిర్వహణాధికారికి సూచించారు.

ఇంతేకాక తిరుపతిదేవుని ఆరాధించిన భక్తుల అనుభూతులు సంకలనంచేసి ప్రచురించాలనీ, దీనివల్ల ప్రజలలో వెంకటేశ్వరునిపై భక్తి అభివృద్ధి కాగలదనీ, గవర్నరు సూచించారు.

గవర్నరు పత్రికా ప్రతినిధులతో ప్రసంగించే సందర్భంలో ఒక పత్రికా ప్రతినిధి చిత్తూరు జిల్లాలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, లోక్‌సభాధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగారి వంటి గొప్పవ్యక్తులు జన్మించారని అంటూండగా గవర్నరు ఆ పరుసలో శ్రీ నీలం సంజీవరెడ్డి పేరు కూడా చెప్పి ఆ వాక్యం ముగించారు.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల్లో గ్రామపరిశ్రమల అభివృద్ధి

58-'59 లో రు 170 లక్షలు మంజూరు: ఆంధ్రకు మరో 3 వేల అంబర్ చర్ఖాలు సప్లై

బొంబాయి, ఫిబ్రవరి 12: ఖాదీ, గ్రామపరిశ్రమల సంఘం, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల్లో ఖాదీ, గ్రామపరిశ్రమలను అభివృద్ధిచేసే నిమిత్తం 1958-59 లో మొత్తం రు. 170 లక్షలు యివ్వటానికి ఆమోదించింది.

ఈ రాష్ట్రాల్లో ప్రభుత్వ పరిగణన ఉన్న సంస్థలకు, ఆమోదించిన పథకాలను బట్టి ప్రత్యేక మొత్తాలను కేటాయిస్తారని పై మొత్తంలో వీటికి సంబంధం ఉండదని గ్రామపరిశ్రమల సంఘం ఒక ప్రకటన చేసింది.

మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాలు, రాష్ట్రమండలుల ప్రతినిధులతో మూడురోజులపాటు సమష్టిగా చర్చలు జరిపినమీదట, యీ ప్రకటన జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో అంబర్ చరఖా కార్యక్రమం క్రింద, శిక్షణపొందిన నూలువడుకు వారికి 3 వేల చరఖా సెట్లు పంచిపెట్టటం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రూ 27 లక్షల పైచిలుకు ఖర్చు అవుతుందనీ, 1958-59 లో నాలుగు వేల కుటుంబాలకు జీవనాధారం లభిస్తుందని అందనావేశారు. గత నవంబర్ ఆఖరువరకు యీ రాష్ట్రంలో తొమ్మిదివేల పైచిలుకు సెట్లు పంపిణీ అయినాయి.

ఈ పథకంక్రింద మద్రాసురాష్ట్రంలో రూ 49 లక్షల ఖర్చుతో 18 వేల సెట్లను పంపిణీచేస్తారు. గత నవంబర్ ఆఖరున మద్రాసు రాష్ట్రంలో 8790 సెట్లు పనిచేస్తున్నాయి.

ఆంధ్ర, మైసూర్, మద్రాసు, కేరళ, బొంబాయి రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో తోళ్ల పరిశ్రమను అభివృద్ధి పరచే ఉద్దేశ్యంతో మద్రాసులో తోళ్ళు, చర్మాల కేంద్ర విక్రయశాలను ఏర్పాటుచేయటం జరుగుతుంది. ఈ గ్రామాల్లోని చర్మకారుల ముడితోళ్ళు పదునుచేసిన చర్మాలను అమ్మిపెట్టటంలో యీ కేంద్రం కృషిచేస్తుంది.

అమెరికాకు బాకీ ఉన్న వెండి

ఆఖరి వాయిదా మొత్తం రవాణా

బొంబాయి, ఫిబ్రవరి 12: ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో అమెరికా వద్దనుంచి ఋణంగా తీసుకొన్న వెండి బాకీ భారతప్రభుత్వంపూర్తిగా తీర్చివేసినది. ఆఖరి వాయిదా మొత్తంగా భారతప్రభుత్వం 90 లక్షల ఫైన్ ఔన్సుల మిశ్రమ వెండివాణాలను (650 టన్నులు) ఈవేళ రవాణాచేసినది. ఈ మొత్తాన్ని తీసుకొని అమెరికన్ ప్రెసిడెంటు లైన్‌కు చెందినవాణ 'ప్రెసిడెంటు హేస్' ఈరోజున బొంబాయి రేవునుంచి న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళినది. ఈ నౌక ఆరు వారాలకు న్యూయార్కు చేరుకొంటుంది.

అమెరికా బాకీ తీర్చడానికి భారత ప్రభుత్వం ఇంతవరకు బొంబాయిరేవు నుంచి ఎనిమిదికోట్ల ఫైన్‌ఔన్సులవెండి రవాణాచేసినది. ఋణంగా తీసుకొన్న మొత్తం 17,20,00,000 ఫైన్‌ఔన్సులు తతిమ్మామొత్తం కలకత్తా రేవునుంచి రవాణా అయినది.

ఈవేళ రవాణాచేసిన మొత్తాన్ని ఆరెగ్రాండియా డాక్సులో బొంబాయిలోని టంకసాల అధికారి శ్రీ బి. ఎస్. డి. అయ్యర్ 'ప్రెసిడెంట్ హేస్' నౌకాధిపతి కెప్టన్ కార్ల్ ఎఫ్. ఎ. జాన్సన్‌కు అప్పగించారు.

రెండవ ప్రపంచయుద్ధకాలంలో అమెరికా 22,60,00,000 ఫైన్ ఔన్సులవెండి అప్పుగా ఇచ్చినది. యుద్ధం ముగిసిన తరువాత అయిదు సంవత్సరాలకు తిరిగి చెల్లించాలని ఒప్పందం. దీని విధిజరిగాంతరం ఆ బాకీ భారత పాకిస్తాన్‌లకు పంచారు. భారతదేశం వాటా 17,20,00,000 ఔన్సులు.

సింగపూర్‌కు స్వపరిపాలన

బ్రిటన్ తన వాగ్దానాన్ని పాలిస్తుందని మాక్మిలన్

సింగపూర్, ఫిబ్రవరి 12: సింగపూర్ కుస్వపరిపాలనను అనుమతించేవిషయంలో లోగడచేసిన వాగ్దానాన్ని బ్రిటన్ నిలుపుకుంటుందని ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ స్పష్టంచేశారు.

కామన్వెల్తు పర్యటనను ముగించుకొని వీరిక్కడికి వచ్చారు.

కామన్వెల్తుకు ఉన్నబలము, విశ్వసనీయతలు తమను ముగ్ధుణ్ణి చేశాయంటూ, దీనికి గొప్ప భవిష్యత్తు ఉన్నదని పత్రికా విలేఖరులు సమావేశంలో వీరన్నారు. నమ్మక అనేది నమ్మకాన్ని పెంపొందిస్తుందన్నారు.

ట్యునీషియా గ్రామంపై ఫ్రెంచి విమానాల దాడినిగురించి వ్యాఖ్యానించటానికి వీరు నిరాకరించారు.

అధినేతల సమావేశాన్ని ప్రస్తావించి, అలాంటి చర్చలు జరిగేయుంటు, నాయకులు చర్చించే కార్యక్రమాలపై అంగీకారం కుదరాలన్నారు.

నిమ్నజాతులకు ప్రత్యేక హక్కులు

'1960 తరువాత గూడా పొడిగించాలి'

హైరవి (సూరత్ జిల్లా), ఫిబ్రవరి 12: నిమ్నజాతులకు యిప్పుడు అనుమతిస్తున్న ప్రత్యేక హక్కులు, సౌకర్యాలను 1960 తరువాత గూడా పొడుగించవలసి ఉంటుందని, వెనుకబడిన తరగతులు, తెగల ఉన్నతికోసం కేంద్రప్రభుత్వం నియమించిన ఉద్యోగి శ్రీ లక్ష్మీకాంత్ శ్రీకాంత్ చెప్పారు. ఇప్పుడు అమల్లో వున్న 10 సంవత్సరాల గడువు 1960 తో తీరిపోతుంది.

అయితే హంజనుల విషయంలో మాత్రం, యింతవరకు జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తేగాని, ఈ గడువును పొడుగించటానికి సిఫారసు చేయనని వివరన్నారు.

అస్పృశ్యతా నివారణ కార్యక్రమాన్ని, రాష్ట్రప్రభుత్వాలు అమలు జరుపుతున్న విధానం, తమకు కొంత అసంతృప్తి కలిగించిందన్నారు.

మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతంలో, హరిజనుడు గృహవసతి సాధించటానికి అవకాశం ఏర్పడ్డప్పుడు మాత్రమే యీ అస్పృశ్యత తొలగిపట్లు చెప్పవచ్చునని శ్రీ కాంత్ అన్నారు.

క్కోక్కో సమాఖ్య అధ్యక్షులుగా

శ్రీ గోపాలరెడ్డి ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 11: అఖిల భారత క్కోక్కో సమాఖ్యఅధ్యక్షులుగా శ్రీ గోపాలరెడ్డిఏకగ్రీవంగా 7 తేదీన కటక్‌లో జరిగిన సమావేశంలో ఎన్నికైనారు.

ప్రమాద రక్షణకు ప్రశస్తమైనది భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈ దినాల్లో
* అగ్ని * మోటార్‌కారు * కార్మిక నష్టపరిహారం
* నౌక * ఫిడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
మా తో సంప్రదించండి;

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు" ఎస్ప్లనేడ్ - మద్రాసు
Telephone : 4241. Telegrams : "UNIGEN"
బ్రాంచీలు : బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ. ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు.

ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ (ఆంధ్రప్రదేశ్)

సూపరింటెండింగు ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, కర్నూలులోని యీ క్రింది పనులకు 5-3-58 తేదీ పా॥ 3 గంటలవరకు టెండర్లు దాఖలుచేసికొనబడును.

పని నెం.	పనిపేరు	టెండరు ఫారం	టెండరు, స్పెసిఫికేషన్ ఖరీదు	టెండరుతోపాటు ఇయరాన్సు
			రు.	రు.
1.	మదనపల్లి ఎస్. ఎస్. పద్ద యిండ్లు కట్టుటకు	ఎల్. ఎస్.	5.10	625/-
2.	ఆరగొండ ఎస్. ఎస్. పద్ద యిండ్లు కట్టుటకు	ఎల్. ఎస్.	5.10	625/-
3.	పుంగనూరు ఎస్.ఎస్. పద్ద యిండ్లు కట్టుటకు	ఎల్. ఎస్.	5.10	625/-
4.	ముదిగుబ్బ ఎస్. ఎస్. పద్ద యిండ్లు కట్టుటకు	ఎల్. ఎస్.	5.10	625/-
5.	పెనుకొండ ఎస్.ఎస్. పద్ద యిండ్లు కట్టుటకు	ఎల్. ఎస్.	5.10	625/-
6.	రాయదోటి ఎస్.ఎస్. పద్ద యిండ్లు కట్టుటకు	ఎల్. ఎస్.	5.10	550/-
7.	ధర్మవరం ఎస్. ఎస్. పద్ద యిండ్లు కట్టుటకు	ఎల్. ఎస్.	5.10	460/-

పెడ్యూల్సు వగైరాలతోనున్న నిర్ణయించిన ఫారములు, టెండరు పత్రముల వివరములు వగైరాలు సూపరింటెండింగు ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) కర్నూలు వారి ఆఫీసులో చీఫ్ అకౌంటెంటువారివద్ద టెండరు మరియు స్పెసిఫికేషనుల ఖరీదు క్రింద రొకముగా లేక మనియార్డరుద్వారా 15-2-58 తేదీనుండి 4-3-58 తేదీ వరకు ఆఫీసు పనిచేయు దినములన్నింటిలో చెల్లించి పొందవచ్చును.

కర్నూలు 8-2-58 } ఓ. తిమ్మయ్య. సూపరింటెండింగు ఇంజనీరు.

దక్షిణ రైల్వే: టెండరు నోటీసు నెం. 13

డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు) గుంతకల్లు వారు నిర్ణయించిన ఫారములో ఈ క్రింది పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లు, 1958 మార్చి 6 వ తేదీ సా॥ 4 గంటల వరకు దాఖలుచేసికొని 1958 మార్చి 7 వ తేదీన పా॥ 4 గంటలకు తమ ఆఫీసునందు తెరచి పరీక్షింతురు.

వరస నెం.	పని పేరు	సుమారు పని చెల్లించవలసిన విలువ మొత్తం	సీనియరిటీ బయానా
1.	ముదినూరు - మంగపట్నం మధ్య 200/15-16 మైలు వద్ద కొత్త క్రాసింగు స్టేషన్ చేయుట (i) రాతి కంకర పట్టాయి చేయుట, చేయుట, (ii) స్టేషన్ బిల్డింగు కట్టుట, (iii) రైలు లెవల్ ప్లాట్‌ఫారం చేయుట.	రూ. 42,695	రూ. 1,280
2.	రేణిగుంట - మామండూరు మధ్య 88/12 మైలువద్ద కొత్త క్రాసింగ్ స్టేషన్ చేయుట, (i) రాతి కంకర పట్టాయి చేయుట, చేయుట, (ii) స్టేషన్ బిల్డింగ్ కట్టుట, (iii) రైయిల్ లెవల్ ప్లాట్ ఫారం చేయుట.	28,800	850
3.	అరక్కోణం - రాయచూరు సెక్షన్‌లో 64 నుండి 69 మైలు వరకు, 101½ నుండి 116 మైలు వరకు బాట కొత్తగా చేయుటకు 1½" మరియు 1" రాతి కంకర పట్టాయి చేయుట.	2,88,100	8,645
4.	గుంటకల్ - ఇండియన్ రైల్వే స్కూల్ పొడిగింపు.	16,460	495
5.	జోనల్ కంట్రాక్టు-1-4-58 తేదీ నుండి ఒకటి, రెండు, మూడు యేండ్లవరకు, ఒకటవ జోనులో పనులుచేయుట, సామానులు, కూలీలు పట్టాయి చేయుట. (హోస్పేట మినహా-కొత్తూరు కలిసి గుండారోడ్ మినహా-సామాన్లు కలిసి)		1,000

టెండరు ఫారములు డివిజనల్ సూపరింటెండెంటు, వర్క్సు, గుంతకల్ వారి నుండి ఫారము ఒకటికి 10 రూ. వంతున డివిజనల్ పే మాస్టర్ గుంతకల్ వారికి గాని ఈ రైల్వేమీద ఏ స్టేషన్ మాస్టర్ కు గాని చెల్లించి పొందిన రసీదును చూపి తీసికొనవచ్చును. ఫారములు ఇతరులకు మార్చగూడదు. వీనికి చెల్లించిన సొమ్ము తిరుగురాదు.

టెండర్లు జారీచేయుటకు ఆఖరు తేది	8-3-58 తేది మధ్యాహ్నం 4 గం॥
బయానాసొమ్ము గుంతకల్ డివిజనల్ అకౌంట్సు ఆఫీసువారు తీసికొను ఆఖరు తేది	4-3-58 తేది మధ్యాహ్నం 4 గం॥

ఇతర వివరములు టెండరు ఫారములను చూచి తెలిసికొనవలెను.

అరబ్ రిపబ్లిక్‌పట్ల సౌదీరాజు 'సైంధవం'

ఎమెన్ చేరకుండా చేయాలని విఫలప్రయత్నం

కైరో, ఫిబ్రవరి 12: ఈజిప్టు, సిరియాలతో ఏర్పడే సంయుక్త అరబ్ రిపబ్లిక్‌తో యెమెన్ చేరిక ఖాయమని అధికారపూర్వకంగా తెలిసింది. ఈ రాజ్యాన్ని ఏ సమాఖ్యలోనూ చేరకుండా చేయాలని సౌదీఅరేబియారాజు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఈయన మాటను యెమెన్ నాయకులు త్రోసివేశారు.

అరబ్ రిపబ్లిక్ ఏర్పడిన తదంతరంగాని యెమెన్ చేరేవీలులేదు. అందువల్ల ఈ చేరికకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు ఈనెల 21 అనంతరం జరుగుతాయి. సిరియా, ఈజిప్టులు కలిసి అరబ్ రిపబ్లిక్‌గా ఏర్పడుతున్నాయి, వీరిలో ఏఒక్కరితోనో ఏకంకావాలి యెమెన్ ఇప్పుడు ఒప్పందం చేసికొనే వీలులేదు. ఈ రిపబ్ల

గంటల పంచాంగం

శోభనాము సం॥ మాఘ బ॥ ద్వాదశి 1958 సం॥ ఫిబ్రవరి 15 శనివారం
తి॥ ద్వాదశి 16-45 పూ॥ సా॥ 16-7
సూర్యం 24-40 ల రా 2-22 కు.
తి॥ త్రయోదశి ఫిబ్రవరి 16 ఆదివారం
తి॥ త్రయోదశి 17-52 ఉ॥ సా॥ 17-46
సూర్యం 22-5 ల 23-49 కు.

ఆంధ్రపత్రిక

ఒక్క లేయని యొనరించిన
పరవళ యుత్రియము తన మనంబున కగు బా
ధొందక మది పేయుటకి
పరాయణము పరమదర్శనమ్ము కెల్లన్
(మహాభారతము)

శోభనాము సం॥ మాఘ బ॥ ద్వాదశి
శనివారం

ఆర్థికమంత్రి రాజీనామా

ఆర్థికమంత్రి పదవికి శ్రీకృష్ణమాచారి రాజీనామా ఇచ్చారు. ప్రధానమంత్రి సిఫార్సును అనుసరించి రాష్ట్రపతి శ్రీకృష్ణమాచారి రాజీనామాను ఆమోదించారు. ముంద్రా కంపెనీల వాటాల బేరాన్ని ఎవరు ప్రారంభించి, ఎవరు పూర్తిచేసినా, ఈ లావాదేవీలకు పూర్తి బాధ్యత ఆర్థిక మంత్రిదేనని ఈ వ్యవహారాన్ని విచారించిన న్యాయమూర్తి శ్రీ చాగ్లా తీర్పు ఇచ్చారు. శ్రీ చాగ్లా తీర్పు ఆవిధంగా వున్నప్పుడు శ్రీ కృష్ణమాచారి ఆర్థిక మంత్రి పదవినుంచి తప్పుకొనడం తప్ప మార్గం లేదు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ శ్రీకృష్ణమాచారికి వ్రాసిన లేఖలో వివరించి [illegible] శ్రీ, శ్రీలో కొన్ని [illegible] చేలు, కొన్ని [illegible] జరిగినవి. వీటికి సమాధానం ఇవ్వడానికి సాధ్యం కాదని కూడా శ్రీ నెహ్రూ ప్రకటించారు.

వాటాల కొనుగోలు వ్యవహారాన్నంతా, ఆద్యంతం, పర్యవేక్షించినది ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ అని, కేవలం ఒక వ్యక్తికి భయం చేయడానికే ఇదంతా జరిగిందని శ్రీ చాగ్లా అభిప్రాయపడినారు. ఇది చాలా తీవ్రమైన ఆరోపణే. జీవితభీమా సంస్థ నిధులన్నీ ప్రజలకు చెందినవి. ఈ నిధుల నిర్వహణకు కేంద్రప్రభుత్వం జీవితభీమా సంస్థను స్థాపించినది. ప్రభుత్వ అధికారుల ఆ దేశాలను ఈ సంస్థ ఉద్యోగులు పాటింపక పోయినా వారిపై ప్రభుత్వం తగిన చర్యా తీసుకోలేదు. ముంద్రా సంస్థల వాటాలను కొనాలని ఆర్థికమంత్రి స్థూలాదేశాలతోనే అయినా ఆర్థిక శాఖా కార్యదర్శి ఈ ఉద్యోగులను ఆదేశించినా వీరు ఆ ఆదేశాలను తిరస్కరించడానికి సర్వస్వతంత్రులు. వారు అలా చేయలేదు. ఆర్థికమంత్రి స్వయంగా ముంద్రా వాటాలను కొనాలని ప్రతిపాదించలేదు. ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి ప్రతిపాదనకు స్థూలంగా వారి ఆమోదాన్ని మాత్రమే తెలియజేశారు. ప్రతిపాదన వారిది కాకపోయినా, అప్రతిపాదనకు స్థూలంగా ఆమోదం తెలిపినందువల్ల ఈ వ్యవహారానికి అంతటికీ ఆర్థికమంత్రే బాధ్యత వహించవలసి వచ్చినది.

శ్రీ చాగ్లా తీర్పుతో నిమిత్తం లేక, విచారణసందర్భంలో కొందరు చేసిన ఆరోపణలను, న్యాయవాదులు చేసిన వాదన [illegible] పురస్కరించుకొని శ్రీ కృష్ణమాచారి ఆర్థికమంత్రి పదవికి రాజీనామా ఇవ్వడంలో చాలా ఉదాత్తంగా ప్రవర్తించారు. రాజ్యాంగకర్తృత్వాను, పరిపాలనా సంప్రదాయాల దృష్ట్యాను బాధ్యత ఆర్థిక మంత్రిదని నిర్ధారణ చేయవచ్చునుగాని, విచారణలో వెల్లడి అయిన విషయాలనుబట్టి నిరూపించడం అంత సులభం గాదు.

విచారణలో వాటాల కొనుగోలుకు సంబంధించినకథ అంతా వెల్లడికాలేదని విచారణాధికారి అభిప్రాయపడ్డారు. కనుక తిరిగి విచారణను జరిపించవలసి వుంటుందని కొందరు భావిస్తున్నారు. తిరిగి విచారణ జరిగినా, జరక్కపోయినా, ద్వితీయ విచారణలో క్రొత్త విషయాలు వెల్లడి అయినా, కాకపోయినా ఆర్థికమంత్రి పదవినుంచి తప్పుకోవలసిందే. తిరిగి విచారణ జరపడంవల్ల ఈ వ్యవహారంతో సన్నిహిత సంబంధంవున్న మరికొందరి బాధ్యతలు వెల్లడి కావచ్చును. పార్లమెంటు సభ్యులు శ్రీ చాగ్లా నివేదికను చర్చింపనున్నది. పునర్విచారణ అవసరమని, సత్యాన్వేషణ సాగవలసి వున్నదని పార్లమెంటుసభ్యులు అభిప్రాయపడితే ప్రభుత్వం మరొక విచారణను జరిపింపవచ్చును.

ఇదే వ్యవహారంపై మరొక విచారణ జరిగినా జరగకపోయినా, ఇంతవరకూ జరిగిన విచారణ, శ్రీ కృష్ణమాచారి రాజీనామా ఇతర మంత్రులకు హెచ్చరికగా వుంటుంది. ముంద్రా వాటాల కొనుగోలు లాంటి లావాదేవీలు ఇతః పూర్వం కొన్ని జరిగినవి. వాటి విషయంలో ఇదే విధమైన విచారణ జరిగివుంటేమంత్రులు, అధికారులు కూడా అన్ని విషయాల్లోనూ ఎక్కువ బాధ్యతతోను, మెలకువతోను వ్యవహరించి వుండేవారు.

భారత, అఫ్గాన్‌ల మైత్రీ సంబంధాలు

నెహ్రూ, జహీర్‌షా ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: భారత ఆఫ్గన్ దేశాల పురాతన మైత్రీ సంబంధాలను ప్రస్తావించి, ఈ సాన్నిహిత్యం మరింత దృఢతరం కాగలదని ఆశిస్తున్నామని ఆఫ్గన్ రాజు జహీర్ షా, భారత ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ జహీర్ షా గౌరవార్థము ఢిల్లీ పురపాలక సంఘం జరిపిన పౌరసన్మానములో మాట్లాడుతూ వీరు పైరీతిని తెలిపారు.

ఈ పౌర సన్మానం చారిత్రాత్మకమైన ఎర్రకోటవద్ద జరిగింది.

త్రోవ పొడవునా ఉభయ దేశాల జాతీయ పతాకలను ఎగురవేశారు. వేలాది ప్రజలు బారులుతీర్చి, జహీర్ షా వస్తూండగా హర్షధ్వానాలుచేశారు.

భారత, ఆఫ్గన్ దేశాల మైత్రి ఒక వేయి సంవత్సరాల నాటిదని, ఆర్థికాభివృద్ధిలోను, అంతర్జాతీయ రంగంలోను ఈ దేశాలు మరింత సన్నిహితంగా వ్యవహరిస్తాయని విశ్వసిస్తున్నానని శ్రీ జహీర్ షా అన్నారు.

శ్రీ నెహ్రూ తమ ప్రకటనలో భాషాసమస్యను ప్రస్తావించి, ఈ విషయంలో తీవ్ర వాదోపవాదాలు జరగడము ఆశ్చర్యంగా ఉందన్నారు. సంస్కృతం, పారసీక భాషలు అత్యంత ప్రాచీన మైనవేనని, ఈ రెండూ ఒకే మూలమునుండి ఆవిర్భవించినట్లు కన్పిస్తోందనీ, ఆఫ్ఘనిస్తానులోని పుష్తూభాష కూడా భారతీయ భాషేనని అన్నారు.

మకమల్పూర్ గ్రామ సందర్శనం

ఇక్కడకు పదకొండుమైళ్ళ దూరంలోని మకమల్పూర్ గ్రామాన్ని శ్రీ జహీర్ షా సందర్శించారు. అక్కడి వ్యవసాయ పద్ధతులను, విద్య, చేతి పనులు, గ్రామీణ సాంస్కృతిక జీవితాన్ని ఆయన చూశారు. జాతీయాభివృద్ధి కార్యక్రమంలో ప్రభుత్వానికి చేస్తున్న తోడ్పాటుకు ప్రజలను ఆయన అభినందించారు. అభివృద్ధి కేంద్రానికి సంబంధించిన ఆరోగ్య మందిరాన్ని శ్రీ జహీర్ షా ప్రారంభించారు. భారత దేశం అనుసరిస్తున్న జాతీయాభివృద్ధి కార్యక్రమాలు ఒక్క ఈ దేశానికే కాక, ఆసియాప్రాంతం అంతటికీ చాలా ముఖ్యమైన వన్నారు.

తుంగభద్ర తగాదా పరిష్కారానికి

ఢిల్లీనుంచి పత్రాలు

మంత్రి నరసింగరావు వెల్లడి

హైదరాబాదు, ఫిబ్రవరి 14: తుంగభద్రా ప్రాజెక్టు క్రింద నది ఎడమవైపున కట్టిన విద్యుత్కేంద్రంలోగాని, విహ్వాన కాల్వల్లోగాని, ఆంధ్రప్రదేశ్ కు భాగం వున్నదన్న వాదాన్ని మైసూరు ప్రభుత్వం తిరస్కరించింది. ఎడమ ప్రక్క జరిగిన పనులలో ఆంధ్రప్రదేశ్ కు ఆవంతగూడా త్రుక్కులు లేవని చెప్పివేసింది.

పూర్వం హైదరాబాదు రాష్ట్రం పి. డబ్ల్యు. డి. మంత్రి, చీఫ్ ఇంజనీరు ఇద్దరూగూడా కన్నడంవాళ్ళు. అందువల్ల, ఈ ప్రాజెక్టు హక్కులకు సంబంధించిన కాగితం ఒక్కటిగూడా, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమయంలో, హైదరాబాదులో మిగిలిపోకుండా చేసేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమాత్రం, తుంగభద్ర ఎడంవైపు కాల్వనీళ్లు, మహబూబు నగరం జిల్లాలో అలంపురం, గద్వాల తాలూకాలకుగూడా ఇవ్వాలని మొదటి ఏర్పాటులో వున్నదని, ఆ ఎడమప్రక్క విద్యుత్కేంద్రంనుంచి హైదరాబాదుదాకా, విద్యుత్తు అందాలని వుండి వుంటుందని భావిస్తోంది.

ఈ అన్ని విషయాలను ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖాధ్యక్షులు, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జే. వి. నరసింగరావు నిన్న మైసూర్ నీటిలో విద్యుత్ సరఫరా కేంద్రాన్ని ప్రారంభిస్తూ వెలడి చేశారు. ఆయన ఇంకా ఈలా చెప్పారు: "ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కాగితాలను ఇమ్మంటే, మైసూరు ప్రభుత్వం ఇవ్వనుపొమ్మంది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఢిల్లీ నుంచి, ఆ పత్రాలను తెప్పించుకోవలసివచ్చింది. ఆ పత్రాలను ఆధారం చేసుకొనే, ఇప్పుడు ఈ హక్కుల కోసం, ప్రభుత్వం పోట్లాడుతోంది. ఎడమవైపు కాల్వల్లో 80 శాతం నీరు, విద్యుత్ కేంద్రాల్లో 80 శాతం విద్యుత్తు మనకు రావలసివున్నాయి. అందుకోసం ప్రభుత్వం అన్నిప్రయత్నాలుచేస్తుంది.

"ఈసంవత్సరంలో రాష్ట్రప్రభుత్వం తెలంగాణాలో 100 గ్రామాలకు, ఆంధ్రలో 800 గ్రామాలకు విద్యుద్శక్తిని సరఫరా చేస్తుంది. ఆంధ్రప్రాంతంలో కార్యక్రమం అనుకున్నట్లు నడుస్తోంది. తెలంగాణాలో ఇంతవరకు 40 గ్రామాలకు విద్యుత్తును ఇచ్చాము. తిక్కిన 60 గ్రామాలకు గూడా ఈ మార్చిలోగా విద్యుత్తు లభింపజేయ్యాలని చూస్తున్నాము.

"అయితే ఇందులో కొన్ని కష్టాలు వున్నాయి. పరికరాలు, తీగలు దొరకడం కష్టంగా వుంది. స్తంభాలు అవీ గూడా సరిగ్గా దొరకడంలేదు. ఇవ్వన్నీ విదేశాలనుంచి రావాలి.

ఆంధ్రప్రాంతంలో 17 వేల గ్రామాలు వున్నాయి. ఇందులో 11 వేల గ్రామాలకు అప్పుడే విద్యుచ్ఛక్తి లభించింది. తెలంగాణాలో 9 వేల గ్రామాలు వున్నాయి. ఇక్కడ 40 గ్రామాలు మాత్రం విద్యుద్వంతాలైనాయి.

సీలేరు ప్రాజెక్టు

రామగుండం విద్యుత్కేంద్రం నిర్మాణంతోపాటు, ఇంకో పెద్ద విద్యుత్కేంద్రం గూడా తలెత్తితే ఈ రేడా పరిస్థితి పోకుండా అందుకోసమే ప్రభుత్వం సీలేరు ప్రాజెక్టు వ్యవహారాన్ని గూర్చి పరిశీలిస్తోంది దీన్నికట్టాలంటే 6 కోట్ల రూపాయలవుతుంది. 120,000,00 కిలోవాట్ల విద్యుత్తు సృష్టిఅవుతుంది. అంటే 500 రూపాయలకు ఒక కిలోవాట్ చొప్పున విద్యుదుత్పత్తి జరుగుతుందన్నమాట. ఈవిధంగా ఇది చాలా చౌకగా పనిపూర్తిఅయ్యే ప్రాజెక్టు అని తేలుతోంది. అయితే ఇటువంటి బాటిని కట్టాలంటే కొంతకాలం పడుతుంది.

మన ఆంధ్రప్రదేశ్ కు పట్టిన ఒక దురదృష్టంవల్ల మనవనులు సరిగా జరగడం లేదు. కేంద్రంలో మనకు జరగవలసిన పనులనుగురించి గట్టిగా మాట్లాడే వారెవ్వరు లేకపోవడం వల్ల, మనరాష్ట్రం అభివృద్ధికి నిజంగా జరగవలసిన పనులేమీ సరిగ్గా జరగడం లేదు.

సూర్యాపేటలో ఇప్పుడు విద్యుద్దీపాలు వేస్తున్నారంటే అది స్థానిక ప్రజలు చేసిన కృషి విజయవంతం కావడం వల్లనే, అవుతున్నదని, ప్రస్తుతం విద్యుత్తును ఉత్పత్తి చెయ్యడానికి పెట్టిన డీజిల్ ఇంజనును తీసివేసి, కాలక్రమంలో దీన్ని గూడా మాచ్‌కుండ్ విద్యుత్ వ్యవస్థలో చేర్చి చేయడం జరుగుతుందని గూడా శ్రీ నరసింగరావు చెప్పారు.

ముందు పురపాలక సంఘం అధ్యక్షులు డా॥ స్వామి, మంత్రి, దీపాలు వెలిగే మాట కొక్క వలసింది గా కోరారు. మంత్రికి సమర్పించిన సన్మాన పత్రంలో, ఈ పట్టణాన్ని మాచ్‌కుండ్ విద్యుత్ వ్యవస్థలో చేర్చింపవలసిందిగా కోరారు.

సూర్యాపేట పురపాలక సంఘం వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిని గూడా సన్మానించింది. ఆయన కార్యవశాత్తు ఈ పట్టణం వచ్చారు. మంత్రుల గౌరవార్థము, తెలంగాణా ఆయుర్వేద వైద్యుల సభలకు వచ్చిన ప్రతినిధుల గౌరవార్థము, పురపాలక సంఘము వారు విందు గూడా ఏర్పాటు చేశారు.

ఒక మహానక్షత్రం రాహుగ్రస్తమైంది

కృష్ణమాచారి రాజీనామాపై ముంద్రా వ్యాఖ్యానం

కలకత్తా, ఫిబ్రవరి 14: "ఒక ఆర్థిక రంగంలో మహాతేజస్సుతో ప్రకాశించే ఒక నక్షత్రం రాహుగ్రస్తమైంది" అని శ్రీ కృష్ణమాచారి రాజీనామాపై శ్రీ ముంద్రా వ్యాఖ్యానించారు.

చాగ్లా నివేదికపై శ్రీ ముంద్రా ఇలా అన్నారు. "ఈ నివేదిక ప్రత్యేకంగా నాకు సంబంధించిన వ్యవహారం కాదు. కాని నిజయితీ, శ్రద్ధతో చేసిన వ్యక్తులను అసమంజస, కలుషిత మయిన విషయాల ఆధారంగా నిందించడం జరిగినందుకు నాకు విచారంగా ఉంది. దానికి సంబంధించని విషయాలు అసమంజసమైన విషయాల పాత్యంలోనికి వచ్చి, అసలు సంగతిని మరుగుపరచాయి. ఈ నివేదిక మూలంగా పరిపాలనా వ్యవస్థ సైతికంగా దెబ్బ తినడం వల్ల దేశానికి తిరని నష్టం వాటిల్లుతుందని విచారంగా ఉంది. అప్పుడే దీని మూలంగా అత్యంత సమర్థుడు, సుప్రసిద్ధుడు అయిన మన ఆర్థిక మంత్రి నిర్బంధంగా ఉద్యోగంనుండి విరమించుకోవలసి వచ్చింది. దేశఆర్థిక రంగంలో మహాతేజస్సుతో ప్రకాశించే ఈ నక్షత్రానికి కృత్రిమగ్రహణం పట్టినది. విచారణసంఘం నివేదిక ఈవిషయంలో ఆఖరి మాటకాదు. నిర్లిప్తంగా, నిష్పాక్షికంగా, వాస్తవిక దృష్టితో వ్యవహారాన్ని కూలంకషంగా పరిశీలిస్తేనే సరియైన నిర్ణయాలకు రావచ్చు."

గోపాలరెడ్డి విచారం

హైదరాబాదు, ఫిబ్రవరి 18: ద్వితీయప్రణాళిక కాలంలో శ్రీ కృష్ణమాచారి నిర్వర్తించవలసిన పనులు ఎన్నో ఉన్నాయనీ, కాని అనుకోని విధంగా జరిగిన సంఘటనలవల్ల తన శాఖలోని ఉద్యోగుల చర్యలకు తమంతట తామే బలిఔతున్నారనీ ఆర్థిక మంత్రి పదవికి శ్రీ కృష్ణమాచారి రాజీనామాపై వ్యాఖ్యానిస్తూ ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కొజవాడ గోపాలరెడ్డి అన్నారు.

"నా చిరకాలమిత్రుడు శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇప్పుడు రాజీనామా ఇస్తున్నందుకు ఎంతో విచారిస్తున్నాను, దేశసంపదను అభివృద్ధి చేయడంలోను, సాధ్యమైనంతవరకూ విదేశ సహాయాన్ని సాధించడంలోను ద్వితీయప్రణాళికాలంలో ఆయనచేయవలసింది చాలా ఉంది. కాని అనుకోని సంఘటనలు జరిగాయి. ఆయన వెళ్ళిపోతున్నారు. ఆయన తమ ఉన్నతపదవికి అప్రతిష్ఠ తెచ్చేపనిఏమీ చేయలేదు. పైగా ఆయన తమశాఖలోని ఉద్యోగులుచేసిన చర్యలకు తమకుతాముగాబలిఔతున్నారు."

"దేశానికి లోటు" అని సుబ్రహ్మణ్యం విచారం

మద్రాసు, ఫిబ్రవరి 14: వాణిజ్యశాఖా మంత్రి పదవిని ఆర్థిక మంత్రి పదవిని అత్యంత సామర్థ్యంతో నిర్వహించిన వారిలో శ్రీ కృష్ణమాచారి ఒకరినీ, విదేశీద్రవ్యం విషయంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితి నుండి ద్వితీయ ప్రణాళికను కాపాడారనీ, ఆయన రాజీనామా ఇవ్వడం దేశానికి లోటనీ మద్రాసు ఆర్థికమంత్రి అన్నారు.

వివిధ దేశాలనుండి సహాయాన్ని పొందడంలో శ్రీ కృష్ణమాచారి విజయం సాధించారనీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో ఆయనకుగల కుశాగ్రబుద్ధి ప్రస్తుత పరిస్థితులలో లోపించడం భారతజాతికి లోటుఅనీ దక్షిణ భారత వాణిజ్యకుండలి అధ్యక్షుడు శ్రీ కె. యస్. డి. రాజా పరీఫ్ అన్నారు.

స్టాక్ మార్కెట్ లో సంచలనం లేదు

బొంబాయి, ఫిబ్రవరి 8: చాగ్లా నివేదిక సరియైన సమయంలోనే వెలువడినా బొంబాయి స్టాక్ మార్కెట్‌లో సంచలనం ఏమీ లేదు. విచారణ జరుగుతున్నంతసేపూ, మార్కెట్‌లో పరిణామాలపట్ల ఎంతో ఆందోళనగా ఉన్నారు. కండి, బంగారు ధరలలోగాని, తాతా వాటాలలోగాని ఎలాంటి మార్పూ లేదు.

ఇక కుగ్రామంలో కృష్ణమాచారి మకాం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: శ్రీ కృష్ణమాచారి రాజకీయాలనుండి పూర్తిగా తప్పుకొని మధ్యప్రదేశ్ లో ఒక కుగ్రామంలో ఒక జీవితం గడుపుతారని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు చెప్పుతున్నారు. లోక్ సభనుండి కాంగ్రెసు పార్టీనుండి కూడా రాజీనామా చేయాలని శ్రీ కృష్ణమాచారి నిర్ణయించుకొన్నారని వీరు అంటున్నారు.

ఆర్థికమంత్రిగా మళ్ళీ కృష్ణమాచారి?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: పార్లమెంటు కాంగ్రెసుపార్టీ మంగళవారం నాడు సమావేశమై కృష్ణమాచారిపై విశ్వాసం ప్రకటించి, మళ్ళీ ఆర్థికమంత్రిగా ఉండవలసిందిగా ఆయనను కోరుతుందని తెలిసింది.

మళ్ళీ ఆర్థిక మంత్రిత్వం స్వీకరించడానికి వీలుగా లోక్ సభలో సభ్యత్వానికి రాజీనామా ఇవ్వవద్దనికూడా ఆయనను కోరతారట.

చాగ్లా నివేదికను మంత్రివర్గం ఈ మధ్యాహ్నం పరిశీలనచేసిన అనంతరం, ఈ సంగతి తెలిసింది.

రు 48 లక్షలతో విశ్వవిద్యాలయ అభివృద్ధి

[1 వ పుట తరువాయి]

అధ్యాపకులు, ఇరుపురిలో ఎవరిలో లోపంవున్నా విద్యాసంస్థ దెబ్బతింటుంది. ప్రజలవద్దనుంచి విరాళాలుగా రు 40 వేలు సుమారుగా లభించాయి. రు 500 నుంచి రు 15 వేల వరకు ఈ విరాళాలు లభించాయి. ఈ ప్రాంతంలో ధనికులు ముందుకువచ్చి ఉపకారవేతనాలు నెలకొల్పాలి."

ఇక నేటి కార్యక్రమం. ఇందులో మొదటిది శ్రీ నీలం సంజీవరెడ్డికి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ ప్రసాదించడం. ముందుముందు వారు ఈ విశ్వవిద్యాలయానికి చేయదగిన సేవ ఎంతయినా వున్నది. కాంగ్రెసువాదిగా, సత్యాగ్రహిగా, వారి సేవలనుగురించి చెప్పనక్కర్లేదు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అవతరణకు వారు, శ్రీ ప్రకాశం పంతులుగారు కారణం. ప్రజాభిప్రాయానికి శ్రీ సంజీవరెడ్డి ఎప్పుడూ విలువనిస్తూనే వున్నారు. శ్రీ ప్రకాశం పంతులు ఈనాడు మన మధ్య లేకపోవడం మన దురదృష్టం. విశ్వవిద్యాలయాన్ని పైకితీసుకురావడానికి, ప్రతిదినిలోను ఆదుకోవడానికి శ్రీ సంజీవరెడ్డి కృషిచేశారు. విశ్వవిద్యాలయం కోర్కెలకు నిజంగా అంతు అంటూ వుండదు. అలాగే ప్రభుత్వాదాయానికి హద్దూ లేదు. కోరినదంతా లభించకపోయినా, ఎన్ని ఇబ్బందులున్నప్పటికి ఆంధ్రప్రభుత్వం ఉదారంగానే వుంటూవచ్చింది. కనుక శ్రీ సంజీవరెడ్డి ఈ విశ్వవిద్యాలయంనుంచి గౌరవ బిరుదాలు పొందినవారిలో అగ్రశ్రేణిని అలంకరించడం మనకు గర్వకారణం కాగలదు. వారి పటుదల, ధైర్యం, ప్రశంసనీయం. చేయదలచుకున్నది చేసి తీరుతారు. న్యాయమని నమ్మినదానిని ఆదరిస్తారు. వారు ఈ విశ్వవిద్యాలయస్నేహితులుగా, ఆప్తులుగా, వుండటం మనకు సంతోషకారణం."

"ఇక వారికి గౌరవ బిరుదాన్ని ప్రసాదించవలసిందిగా ఛాన్సెలరును కోరుతున్నాను.'

విశ్వవిద్యాలయాల స్వాతంత్ర్యం

[1 వ పుట తరువాయి]

లయము, తిరువాన్కూరు (కేరళ) విశ్వవిద్యాలయము, ఇట్లా ఏర్పడిన వేనని ఆయన చెప్పారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం గూడా ఆ కోవకు చెందింది. అందువల్ల దీన్ని ఇప్పుడే కొత్తగా విశ్లేషిస్తే విశ్వవిద్యాలయంగా పేర్కొనడానికి లేదు. ఈ విశ్వవిద్యాలయం పుణ్యక్షేత్రం పవిత్రమైంది. అందుకు తగినట్లుగా విశ్వవిద్యాలయం ఆధ్యాత్మిక భావపరాయణత కలిగి ధర్మతత్వంలోని గరువతత్వాన్ని లాలిత్యాన్ని పరమ భావాన్ని పెంపొందించుకొని అన్ని విశ్వవిద్యాలయాలకు ఆదర్శకంగా తీయారుకావలదని ఆశిస్తున్నాను" అన్నారు.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల మధ్యవున్న స్నేహాసంబంధాలను గూర్చి ప్రశంసిస్తూ, డా॥ మొదలియారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునికి, ఇతర అధికారులకు, ఆంధ్ర ముఖ్యమంత్రికి, రిక్కిన మంత్రులకు, ఉద్యోగులకు, ధన్యవాదాలు సమర్పించారు. మద్రాసు రాష్ట్రానికి, ఆరాష్ట్రం ప్రజలకు వీరుచేసిన మేళ్లు మరువరానివి అన్నారు. ముందు ముందు గూడా ఈ స్నేహాసంబంధం ఇట్లాగే కొనసాగాలని విజ్ఞప్తి చేశారు.

ఎంకరెడ్డిపల్లివద్ద విమాన ప్రమాదం

చోదకుని మరణం

హైదరాబాదు, ఫిబ్రవరి 14: భారత వైమానిక శాఖకు చెందిన శిక్షణ విమానం ఒకటి నిన్న మెదక్ జిల్లాలోని ఎంకరెడ్డిపల్లి వద్ద కూలిపోయింది. చోదకుడొక్కడే ఈ విమానంలో ఉన్నాడు; అతడు మరణించాడు.

నిన్న ఉదయం ఈ విమానం హకీంపేట విమానాశ్రయంనుంచి బయలుదేరింది. తిరిగి మధ్యాహ్నానికి ఇక్కడకు చేరవలసింది. కానీ ఎంకరెడ్డిపల్లి వద్ద విమానం పూర్తిగా దగ్ధమైపోయింది. చోదకుని శవం విమానానికి దూరంగా పడిపోయింది.

నేడు ఉభయం ప్రమాదం జరిగిన చోటకు వైమానికశాఖ ఉద్యోగులు వెళ్లారు.

'వేరుసెనగ ఎగుమతి నిలిపివేత రైతుల్ని మోసం చేయడమే'

కేంద్రప్రభుత్వ విధానంపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డి విమర్శ

తణుకు, ఫిబ్రవరి 11: వేరుసెనగ ఎగుమతులను నిలిపివేస్తూ కేంద్రప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు ధరలు పడిపోయ్యాయనీ, ఒకవైపున పంటలు ఎక్కువగా పండించాలని చెబుతూ ఇలాంటి ఉత్తరువులు జారీచేయటం రైతులను మోసగించటమే అనీ రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఈవేళ ఇక్కడ జిల్లా వ్యవసాయ, చెరుకు, పండ్ల ప్రదర్శన సభలను ప్రారంభిస్తూ విమర్శించారు.

ఆహ్వానసంఘం తరపున శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు మంత్రికి స్వాగతం చెప్పి సన్మానపత్రం సమర్పించారు. గోదావరి ఆనకట్టఎత్తు పెంచాలనీ, కాల్లేరు ముంపునివారణ పథకాన్ని అమలుజరపాలనీ, ఏజిల్లాలోనూ లేని ఎ. బి. సి. తరగతులధూమ విభజనను ఇక్కడకూడా రద్దుచెయ్యాలనీ ఆయన మంత్రిని అర్థించారు. శ్రీ యం తులు జవ్వాది లక్ష్మయ్య నాయుడు, నెక్కంటి వెంకట్రామయ్య, శ్రీ తిమ్మారెడ్డికి పూలహారాలువేసి గౌరవించారు.

శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో ఇలా చెప్పారు: దేశంలోని రైతులందరికీ ఇప్పుడు ప్రమాదం వస్తోంది. తాను చెప్పేకష్టానికి అతడికి సరియైన ప్రతిఫలం వస్తోందా? అనేదే ప్రశ్న. కాసనసభలో ఈ ప్రశ్నకు సమాధానం రాబట్టవలసిఉన్నది. నూటికి 90 మందిఉన్న ఈవర్గంపట్ల ప్రభుత్వం చూపవలసినశ్రద్ధ చూపటంలేదు. రైతులతోపాటు కూలీలుకూడా ఈ నాడు ఆ సేకఇబ్బందులకు గురిగావలసివస్తోంది. రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు పన్నుల రూపంలో ఎంతోధనం ప్రజలవద్ద వసూలుచేస్తున్నాయి. అయినా ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటుకావటంలేదు."

"కేంద్రప్రభుత్వం వేరుసెనగ ఎగుమతులను నిలిపివేస్తూ ఉత్తరువులు జారీచేసింది. అప్పుడే ధరలు మరుసటిరోజుకు 6-8-0 నుంచి రు 4 లకుపడిగిపోయ్యాయి. నిరుడు వేరుసెనగ అదనంగా పండించిన వారికి నా చేతనే బహుమతులు పంచిపెట్టించారు. ఇప్పుడు ఈ ఉత్తరువులను జారీ చేయటం నిజంగా హాస్యాస్పదం. ఇది రైతులను మోసం చేయడంతప్ప మరొకటికాదు. రైతు తాను పండించే పంటకు హెచ్చుధరవస్తే పండిస్తాడు గానీ, లేకపోతే పండించడు."

"రైతులు సంఘాలను ఏర్పాటు చేసుకుని తమ కష్టనష్టాలనుగూర్చి చర్చించుకోవటం తప్పని కొందరు పెద్దల అభిప్రాయం. అధికారాన్ని, తెలివినీ ఉపయోగించి రైతులను వీరు అన్యాయం చేస్తుంటే ఎంతకాలంసహించి ఊరుకోవటమో తెలియటంలేదు. మీరంతా సంఘాలలోపరి సంఘటితపడటం అవసరం. ప్రతిసంవత్సరం రెండుసార్లు ఢిల్లీలో రైతు సంఘాల మహాసభలు జరుగుతాయి. మీరు ఆసభలకుహాజరై మీ బాధలను అక్కడ ఉన్న పెద్దలకు చెప్పకోండి. ఇప్పుడు ఆంధ్రలోని విద్యాసంస్థలు ఎగుమతికాకుండా నిల్వ ఉన్నాయి. ఇందుకు కారణం బాగన్లు లేకపోవటమే అని సమాధానం చెబుతున్నారు."

"ఏ దేశమైన కష్టపడేవారిని గుర్తించకపోతే బాగుపడదు. అమెరికాలో గోధుమలకు ధర నిర్ణయించేటప్పుడు రైతులతో సంప్రదించినానీ ప్రభుత్వం ఆ పని చెయ్యదు. మిగతా దేశాలలో కూడా ఈ విధంగానే జరుగుతుంది. భారత ప్రభుత్వం రైతులతో సంప్రదించకుండా వేరుసెనగ ఎగుమతులను నిలిపివేయటం బాగుండలేదు. పంట అంతా వ్యాపారస్థుల చేతుల్లోకిపోయింతరువాత ధరలు పెరుగుతాయి. ప్రభుత్వంలో రైతులకంటే వ్యాపారస్థులకే ఎక్కువ పలుకుబడి ఉంది."

"గోదావరి నదినీరు కాతం మాత్రమే ఉపయోగపడుతోంది. ఈ నీరు ఇంకా ఎక్కువ ఉపయోగపడేట్లు చెయటం అవసరం. ఇందుకు మీరంతా ప్రభుత్వంమీద వత్తిడితెచ్చి ప్రాజెక్టులు సాధించండి. దేశంలో విద్యుచ్ఛక్తి లభించే అవకాశాలు కొల్లలుగా ఉన్నాయి. కానీ దీనిని గ్రామాలకు సరఫరా చెయ్యటానికి ప్రభుత్వంవద్ద తగినంత డబ్బులేదు. అందువల్ల ప్రభుత్వానికి పెట్టుబడి పెట్టండి. రష్యాలో అభివృద్ధిపనుల నిర్వహణకు ప్రజలు ఎన్నో విధాల తోడ్పడ్డారు."

"ఉద్యోగులే వర్షాలా నేరంచేస్తే అందుకు బాధ్యులు ప్రజలేనని చెప్పవలసి ఉంటుంది. పిల్లలకు బుద్ధి చెప్పినట్లే వీరికికూడా అలాంటిపనులు కూడదని తెలియచెప్పాలి.

సనత్‌నగర్, విశాఖ పారిశ్రామిక కేంద్రాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12: సనత్‌నగరం, విశాఖపట్నం పారిశ్రామిక కేంద్రాలకు 1956-57 లో కేంద్రప్రభుత్వం యిచ్చిన బుణాలు ఏమాత్రం ఖర్చుకాలేదు సనత్ నగర్ కేంద్రానికి ఎప్పుడో సంవత్సరం ఆఖరున అనుమతులభించటం, విశాఖపట్నం విషయంలో భూమిని స్వాధీనం చేసుకోటానికి ఎన్నో ఆటంకాలను ఎదుర్కోవలసి రావటం, దీనికి కారణాలని తెలుస్తున్నది.

1957-58 లో ప్లాన్లు, లే ఔట్లు బ్లూప్రింట్ల తయారులాంటి ప్ర

కృష్ణమాచారి రాజీనామా

దక్షిణ ప్రాంతంలో వచ్చే పరిణామాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: కాంగ్రెసు పార్లమెంటరీపక్ష కార్య నిర్వాహక వర్గం నేడు ఇక్కడ సమావేశమైన సమయం ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామా గురించి స్పష్టంగా ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమాచారి రాజీనామా అంగీకరిస్తూ ఆయనకు తాను లేఖ వ్రాసినట్లు శ్రీ నెహ్రూ కార్యవర్గ సభ్యులకు తెలియపరచారు.

శ్రీ కృష్ణమాచారి రాజీనామా అంగీకరించవద్దని కోరుతూ దక్షిణ భారత దేశంలోని కాంగ్రెసు సంఘాలు, పురపాలక సంఘాలు, విద్యాసంస్థలు పంపుతున్న తంతివార్తలు, లేఖలు తినకు అసంఖ్యాకంగా చేరుతున్నవని శ్రీ నెహ్రూ చెప్పారు. రాజీనామా అంగీకరించడంవల్ల దక్షిణ ప్రాంతంలో ఏమైనా కొన్ని పరిణామాలు సంభవించవచ్చు.

కార్యనిర్వాహక వర్గంవారి నిర్ణయాను సారం చాగ్లా విచారణసంఘం నివేదిక గురించి చర్చించే నిమిత్తం కాంగ్రెసు పార్లమెంటరీ పక్షం మొదట్లో ఏర్పాటు చేసినట్లుగా ఆదివారంనాడు కాని ఫిబ్రవరి 17 వ తేదీ సోమవారం సమావేశం అవుతుంది. నివేదిక పై చర్చకు కార్యనిర్వాహక వర్గం ఆదివారం ఉదయం సమావేశం అవుతుంది. పార్లమెంటరీ పక్ష సర్వసభ్య సమావేశానికి ముందుగా ఆ నివేదికపట్ల పలువురు సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొనే నిమిత్తం కార్యవర్గం తిరిగి ఆదివారం సాయంకాలం సమావేశం కావచ్చునని సమావేశానికి ఇతర సభ్యులనుకూడా ఆహ్వానించవచ్చునని తెలుస్తున్నది.

చాగ్లా నివేదిక పై లోక్‌సభలో చర్చ

బుధవారంనాడు జరిగే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ముంబాయి రాష్ట్రం కొనసాగుటపై చాగ్లా సంఘ నివేదికను లోక్‌సభ వచ్చేబుధవారం 19వ తేదీనాడు చర్చిస్తుందని తెలుస్తోంది. నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఈ చర్చ మంగళవారం జరగవలసి ఉంది. కాని రాష్ట్రపతి ప్రసంగంపై బుధవారం కొనసాగి, మంగళవారం జరగాల్సిన చర్చ బుధవారానికి వాయిదా పడుతుందని అనుకొంటున్నారు. శ్రీ చాగ్లా నివేదికపై బుధవారం జరిగే చర్చ జరిగే అవకాశం

19న మద్రాసుకు శ్రీ కృష్ణమాచారి ప్రయాణం

మంగళవారం 18వ తేదీన శ్రీ కృష్ణమాచారి పార్లమెంటులో తమ రాజీనామాకు సంబంధించి ప్రకటన చేస్తారు. చాగ్లా నివేదికలో తమపై వెలువడిన వ్యాఖ్యానాన్ని గురించి ఈ ప్రసంగంలో ప్రస్తావిస్తారని తెలుస్తోంది.

19వ తేదీ ఉదయం ఇక్కడినుండి మద్రాసుకు బయలుదేరాలని శ్రీ కృష్ణమాచారి నిర్ణయించుకొన్నారు.

లోక్‌సభనుండి కూడా రాజీనామా ఇచ్చి, రాజకీయాలనుండి నిష్క్రమించాలని ఈయన ఇదివరలో అనుకొన్నారుకాని లోక్‌సభనుండి వైదొలగక పోవచ్చునని ఇప్పుడు తెలిసింది. చాగ్లా నివేదికను పరిశీలించేందుకు సోమవారంనాడు జరిగే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి శ్రీ కృష్ణమాచారి హాజరయ్యేదీ, లేనిదీ ఇంకా తెలియలేదు.

అత్యధిక శక్తిగల ఉదజని బాంబులు

బ్రిటిష్ వైమానిక శాఖకు ఇస్తున్నట్లు ప్రకటన

లండన్, ఫిబ్రవరి 13: పది లక్షల టన్నుల ప్రేలుడు పదార్థాల శక్తిగల ఉదజని బాంబులను ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నారనీ, వీటిని వైమానిక శాఖకు అందజేయడం ప్రారంభిమైందనీ బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది.

పార్లమెంటుకు సమర్పించిన రక్షణ శాఖ వార్షిక నివేదికలో ఈవిషయాన్ని తెలిపారు.

ఈ బాంబులతో ఉన్న విమానాలు ఇతర బాంబర్ విమానాలతో సమాన వేగంగా వెళ్ళగల వన్నారు. అమెరికాలో ఉత్పత్తి అయిన హ్యోమాస్త్ర రాకెట్‌ను మించినదానిని బ్రిటన్‌లో ఉత్పత్తి చేస్తున్నారనీ, వీటి ఈ కృషి అమెరికా తోడ్పాటుతోనే జరుగుతోందనీ, దీనిని భూగర్భంనుండి వదలాలని అనుకుంటున్నారనీ కూడా పేర్కొన్నారు.

అమెరికా హ్యోమాస్త్రాలకు బ్రిటన్ అంగీకారం

అమెరికా సరఫరా చేస్తానన్న హ్యోమాస్త్రాలను తీసికొనడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించిందని కూడా దీనిలో తెలిపారు. ఈ విషయమై ఒప్పందము త్వరలోనే పూర్తి అవుతుందనీ, ఒప్పందం షరతులను వెల్లడిస్తామనీ ఈ నివేదికలో పేర్కొన్నారు.

ట్యునీషియాలో తీవ్రస్థితి

ఫ్రెంచి సైన్యాలను వెళ్ళగొట్టడానికి యుద్ధానికి సిద్ధమని బూర్గీబా హెచ్చరిక

ట్యూనిస్, ఫిబ్రవరి 13: భద్రతాపాతం జరుగనిదే ట్యునీషియాలోని ఫ్రెంచి సైన్యాలను ఉపసంహరించ కూడదని ఫ్రాన్స్ కోరుతున్న పక్షంలో యుద్ధం చేయడానికి "మాకు భయమేమీ లే"దని ట్యునీషియా అధ్యక్షుడు శ్రీ హబిబ్ బూర్గీబా నేడు ప్రకటించారు.

ఫ్రెంచి సైన్యాలు ట్యునీషియా నుంచి పూర్తిగా వైదొలగాలని శ్రీ బూర్గీబా పునరుద్ఘాటించారు. అది జరిగిన తరువాత మాత్రమే ఫ్రెంచి వారితో సహకరించడం అనేది సాధ్యమని ఆయన సూచించారు.

"అవసరమైతే స్వాతంత్ర్య యోధులతోకలసి పర్వతాలలోనికి పోయి అక్కడినుంచి పోరాటం సాగించడానికి బూర్గీబా సిద్ధమని ఫ్రాన్సుకు తెలుసు, ప్రపంచానికి కూడా తెలుసు" అని అధ్యక్షుడు ప్రకటించారు.

'సకియత్ స్మారకదినం'

క్రందటి వారాంతంలో ట్యునీషియాలోని సకియత్ గ్రామంపై ఫ్రెంచి విమానాలు బాంబులు వేసినవి. ఆ దాడిలో నష్టపడిన వారి సహాయార్థం దేశపు దేశంలో అంతటా 'సకియత్ స్మారక దినం' జరపడానికి సన్నాహాలు జరుగుతున్నవి. దానితో దేశంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినది.

ట్యునీషియనులు, ఫ్రెంచివారు కూడా ఏలాంటి పరిణామాలు సంభవించినా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నారు. సకియత్ గ్రామంపై దాడి మూలంగా ఏర్పడిన తీవ్రపరిస్థితి విషమం కావడానికి దోహదమిచ్చే సంఘటన ఏమీ జరుగకుండా ఉండాలని ఉభయులు కోరుకున్నారు.

ట్యునీషియాలో ఉన్న 15,000 మంది ఫ్రెంచి సైనికులు తమ శిబిరాలు దాటి బయటికి రాకూడదని ఆంక్షవిధించారు. శిబిరాలకు చుట్టూ ట్యునీషియన్ సైనికులు కాపలా ఉన్నారు. శిబిరాలు విడిచి బయటికి వస్తే ఫ్రెంచివారిమీద తుపాకీకాల్పులు జరపమని ట్యునీషియన్ సైనికులకు ఉత్తర్వు చేశారు.

అదేవిధంగా బజెర్తా నావికా సైన్యకేంద్రానికి వచ్చే ఫ్రెంచి నౌకలపై కత్తిపోట్లు కాల్పులు జరపడానికి ట్యునీషియా సైన్యాలు సిద్ధంగా ఉన్నవి. ఫ్రెంచివిమానాలు ప్రయాణాలు చేయకూడదని నిషేధించారు.

భద్రతామండలి సమావేశం

ట్యునీషియా కోరికపై త్వరలో భద్రతామండలి సమావేశం ఏర్పాటుచేసేవిషయమై విదేశ రాజ్య సమితి కేంద్రకార్యాలయంలో ప్రతినిధి వర్గాలవారు సంప్రతింపులు జరుపుతున్నారని న్యూయార్కునుంచి వచ్చిన వార్తలు ఉన్నవి. ట్యునీషియా ఈ సందర్భంలో త్వరలోనే సమితి విజ్ఞప్తి చేయనున్నది.

ట్యునీషియాలోని ఫ్రెంచిసైన్యాలు ప్రభుత్వం విధించిన నిర్బంధాలు ఉల్లంఘిస్తే "రక్షణకు వలసిన చర్యలు జరుపుతా"మని అమెరికాలోని ట్యునీషియా రాయబారి శ్రీ మాంగ్లిస్లి ఈ వేళ అధికారరీత్యా భద్రతామండలికి తెలియపరిచారు. పరిణామాలకు ట్యునీషియా బాధ్యత వహించదనికూడా శ్రీ క్లిం తెలియపరచారు.

'మధ్యవర్తిత్వం'

ట్యునీషియా, ఫ్రాన్సుదేశాల వివాదం పరిష్కరించడానికి మధ్యవర్తిత్వం నెరపే అవకాశాలుగురించి అమెరికా విదేశాంగశాఖ ఉపకార్యదర్శి శ్రీ క్రిస్టియన్ హెర్టర్‌తో ఈ వేళ చర్చించినట్లు వాషింగన్‌లోని ఫ్రెంచి రాయబారి శ్రీ హెర్వాఅల్పాండ్ చెప్పారు. మధ్యవర్తిత్వం నెరపడానికి అమెరికా అధికారరీత్యా నూతన ఏమీ చేయలేదని కూడా ఆయన చెప్పారు.

వినోద ప్రతిపాదనలు

పారిస్, ఫిబ్రవరి 13: ఫ్రాన్స్, ట్యునీషియాల మధ్య వైషమ్యం తొలగించడానికి ఫ్రెంచి ప్రభుత్వం కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసినదని విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ పినో నేటి రాత్రి జాతీయ శాసన సభలో వెల్లడి చేశారు.

ఫ్రెంచి సైన్యాలపై ఒత్తిడి ఉన్నంతకాలము ట్యునీషియాలో సంభాషణలు ప్రారంభించడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

డా॥ హెరా విమర్శ

కలకత్తా, ఫిబ్రవరి 13: ఫ్రెంచి విమానాలు ఇటీవల ట్యునీషియాలోని గ్రామంపై బాంబులు వేయడం 'మూర్ఖత్వ' మని ఉత్తర వియత్‌నాం అధ్యక్షుడు డా॥ హోచిమిన్ ఈ వేళ చెప్పారు.

"ఫ్రెంచివారి కళ్ళు మూసుకుపోయినవి. వారికి యుక్తాయుక్త విచక్షణ లేకుండా పోయిన"దని పత్రికా విలేఖరులతో గోష్ఠిలో డా॥ హో చెప్పారు.

వియత్‌నాం ఈ విషయంలో ట్యునీషియాను బలపరుస్తుందనికూడా ఆయన చెప్పారు.

భద్రతామండలికి ట్యునీషియా విజ్ఞప్తి

న్యూయార్కు, ఫిబ్రవరి 13: భద్రతామండలి చర్చనీయాంశాలలో 'ట్యునీషియాపై ఫ్రాన్సుజరిపిన దురాక్రమణ' ఒక చర్చనీయాంశంగా చేర్చవలిసిందని ట్యునీషియా ఈ వేళ అధికారరీత్యా కోరింది.

ఈవిషయం చర్చించడానికి భద్రతామండలి బహుశః సోమవారం నాడు సమావేశం కావచ్చునని అభిజ్ఞవర్గాలు అంటున్నారు.

సమితిలో ప్రధాన ట్యునీషియా ప్రతినిధి శ్రీ మంగోస్లిన్, ఈనెల భద్రతామండలి అధ్యక్షుడు, రష్యా ప్రతినిధి అయిన శ్రీ అర్కాడీ పోపోవ్‌కు ఒక లేఖ ద్వారా ఈవిజ్ఞప్తి అందజేశారు.

బాంబులు వేసినతరువాత సకియత్‌లో 86 గురు మరణించారనీ, ఇంచుమించుగా నూరుగురికి గాయాలు తగిలాయనీ, ట్యునీషియా కార్మిక సంఘం నేడొక నివేదిక ప్రకటించారు. ఒక ప్రతినిధివర్గం బాంబులు వేసిన తరవాత ఆయా ప్రాంతాలలో పర్యటించి ఈ నివేదిక తయారు చేశారు.

మెడిజ్ ఎల్ బాబ్‌లోను, తేకఫ్‌లోను, గాఫ్సాలోనుఉన్న ఫ్రెంచి వాణిజ్య ప్రతినిధి వర్గాల కార్యాలయాలు మూసివెయ్యవలసిందని ఈ వేళ ట్యునీషియా అధికారులు కోరారని ఫ్రెంచి వరాలీవేళ చెల్లడించారు.

ఫ్రెంచి ట్యునీషియా ఒడంబడికకు, ఈ విధంగా వాణిజ్య ప్రతినిధి వర్గ కార్యాలయాలు వెయ్యనివడం విరుద్ధం కనక ఇవి మూసివెయ్యరాదని ఫ్రెంచి చార్జ్ డి ఎఫైర్స్ అన్నారని తెలుస్తున్నది.

గత శనివారంనాడు ట్యునీషియా గ్రామం సకియత్‌పై జరిపిన విమాన ప్రయోగం సముచితమయినదే అని ఫ్రెంచి సైన్యాధికారులు భావిస్తున్నారు. లేకపోతే ఇంకా ఎక్కువ నష్టం జరిగి ఉండేదని వీరు భావిస్తున్నారు.

చెన్నూరుసమీపంలో బస్సు ప్రమాదం

ఒకని మరణం 8 మందికి తీవ్రగాయాలు

కడప, ఫిబ్రవరి 13: చెన్నూరుసమీపంలో నేటిమధ్యాహ్నం జరిగినబస్సు ప్రమాదంలో ఒకరు మరణించారు. ప్రయాణీకులందరికీ గాయాలు తగిలాయి. ఇందులో 8 మందికి తీవ్రంగాతగిలాయి.

చెన్నూరునుంచి ఈబస్సుతిరిగివస్తుండగా, దారిలో చిన్నతెనవద్ద ఏదో చెడిపోయి కాస్సేపులగిండట. ఇంజను పటుతప్పి బస్సుప్రక్కనే గుంటలో పడిపోయింది. చనిపోయిన ప్రయాణీకుని పేరు కొండయ్య. ఇతనివయస్సు 45 సంవత్సరములు. తీవ్రంగా గాయపడిన 8 మందినిఇక్కడ ఆస్పత్రిలోచేర్చారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. (స్వ. వి.)

ఇరాక్, జోర్డాన్ సమాఖ్య ఏర్పాటు

-ఒప్పందంపై సంతకాలు

అమ్మన్, ఫిబ్రవరి 14: ఇరాక్, జోర్డాన్ రాజ్యాలను కలిపి ఒక సమాఖ్యగా ఏర్పాటు చేసే ఒప్పందంపై ఉభయ దేశాల రాజులు నేటి ఉదయం సంతకాలు చేశారు.

ఇరాక్ యువరాజు అబ్దుల్ ఇల్లా మంత్రివర్గ సభ్యులతో కలిసి ఉభయ దేశాల అధిపతులూ రాత్రి అంతా కూర్చుని ఈ ఒప్పందానికి స్థిరరూపం ఇచ్చారు. ఈ ఒప్పందంలోని వివరాలను మాత్రం ఇంకా ప్రకటించలేదు. కాని రెండు దేశాలూ కలిసి ఒకే ప్రభుత్వం, ఒకే సైన్యం, ఒకే ఆర్థికవిధానం, ఒకే విదేశాంగ విధానం, ఇద్దరు రాజులు ఉంటారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

మకారియోస్‌తో సైప్రస్ గవర్నరు చర్చ

ఏథెన్స్, ఫిబ్రవరి, 13: సైప్రస్ జాతీయోద్యమ నాయకుడు ఆర్చిబిషప్ మకారియోస్‌తో ఈ ద్వీపగవర్నరు సర్ ఫుట్ నేడు 80 నిముషాలపాటు సంప్రదింపులు జరిపారు. అల్లర్లనుగురించి మాట్లాడాననీ, శాంతంగా వ్యవహరిస్తే, సైప్రస్ సమస్య పరిష్కారానికి తగ్గ కాలం ఉంటుందని చెప్పాననీ గవర్నరు తెలిపారు.

రామాపురంలో 43 ఇండ్లు దగ్ధం

కడప, ఫిబ్రవరి 13: నిదవటం తాలూకా రామాపురంలోని హరిజనవాడలో 6వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి 43 ఇండ్లు దగ్ధమైనవి.

'కాశ్మీర్ భారత్‌కు చెందుతుంది'

డాక్టర్ హోచిమిన్ విస్పష్ట ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 13: "కాశ్మీర్ భారతదేశానికి చెందుతుం"దని ఉత్తర వియత్‌నాం అధ్యక్షుడు డాక్టర్ హోచిమిన్ నేటిరాత్రి ఇక్కడ ప్రకటించారు.

భారతదేశంలో డాక్టర్ హో పదిరోజులపాటు పర్యటించారు. ఆయన పర్యటన ఈ వేళతో ముగిసినది. ఈరాత్రి రాజభవనంలో పత్రికావిలేఖరులతో గోష్ఠిలో డాక్టర్ హోచిమిన్ పైవిధంగా చెప్పారు.

ఇంతవరకు కాశ్మీర్ గురించి ఎందుకు ప్రస్తావించలేదని విలేఖరులు ప్రశ్నించగా డాక్టర్ హోచిమిన్ ఇలా చెప్పారు: "కాశ్మీర్ గురించిన సమస్య ఏమీ లేదని నా అభిప్రాయం. కాశ్మీర్ మీద (భారతదేశానిది). కాశ్మీర్ గురించి ఏమైనా చెప్పాలంటే నేను బెంగుళూరు గురించి, బొంబాయి గురించి, కలకత్తాగురించికూడా మాట్లాడవలసి వస్తుంది.

"కాశ్మీర్‌కు రావలసినదని సదర్ ఇరియాసత్, ఆయన సతీమణి నన్ను ఆహ్వానించారు. ఎప్పుడయినా ప్రచ్ఛన్నంగా కాశ్మీర్ చూడడానికి నా కాయశిక్షులు ప్రయత్నంచేస్తానని వారితో చెప్పాను."

ఢిల్లీలో గ్రాహం చర్చలు సమాప్తం

కరాచీకి ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఐక్యరాజ్య సమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం భారత ప్రభుత్వంతో సాగిస్తున్న చర్చలు ముగిసినవి. డాక్టర్ గ్రాహం నేటిరాత్రి ఢిల్లీనుంచి విమానంలో కరాచికి బయలుదేరి వెళ్ళారు.

"కరాచిలో కొలదిరోజులు గడిపిన తరువాత జనీవాకు వెళ్లి అక్కడ మా నివేదిక తయారుచేస్తాము" అని ఇక్కడినుంచి బయలుదేరి వెళ్ళేముందు డాక్టర్ గ్రాహం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఢిల్లీలో జరిపిన సంభాషణలు మీకు సంతృప్తికరంగా ఉన్నవా అసంతృప్తికరంగా ఉన్నవా అని విలేఖరులు ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పడానికి నిరాకరించారు. కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఏమైనా కొత్త మార్గం కూచించడానికి ఈ సంభాషణలు ఉపకరించిన వా అని ప్రశ్నిస్తే కూడా డాక్టర్ గ్రాహం సమాధానం చెప్పలేదు. అన్ని ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఒక్కటేమాట చెప్పారు. "నా కృషిగురించి చర్చించను" అని ఆయన అన్నారు.

డాక్టర్ గ్రాహం వెంట ఆయన సలహాదారులు శ్రీ జె. జి. ఎంగర్స్, శ్రీ ఎల్మార్ జాక్సన్ ఉన్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు భారత ప్రభుత్వ కామన్వెల్త్ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జె. దేశాయ్, పాకిస్తాన్ హైకమిషనరు శ్రీ జియా ఉద్దీన్ వీడ్కోలు ఇచ్చారు.

డాక్టర్ గ్రాహం భారత పాకిస్తానులలో గడిపిన నెలరోజుల్లో ఢిల్లీకి మూడు పర్యాయాలు వచ్చారు. ఆయన నిన్న ప్రధాని శ్రీ నెహ్రూను, రక్షణ శాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కలుసుకొన్నారు.

'ఎగుమతి విధాన సంస్కరణలు మేలుకలగేట్లుగా ఉండాలి'

మంత్రి తిమ్మారెడ్డి సూచన: సూర్యాపేటలో పంటల విక్రయశాలకు ప్రారంభోత్సవం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

సూర్యాపేట, ఫిబ్రవరి 13: "భారతప్రభుత్వం ఎగుమతి విధానంవల్ల వ్యవసాయదారులకు గిట్టుబాటయిన ధరలు లభించాలి. ఈ ధరలవల్ల, రైతులకు సౌకర్యం కలగాలి. పంటలకు ముందే ధరలు నిర్ణయిస్తే, వ్యాపారస్థులకు కాకుండా, వ్యవసాయదారులకు మేలుకలుగుతుంది."

అని రాష్ట్రప్రభుత్వం వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈవేళ ఇక్కడ వ్యవసాయపంటల విక్రయశాలకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి ఈవేళ ఉదయం హైదరాబాదు నుంచి ఇక్కడికి వచ్చారు.

వ్యవసాయదారులకుఅనుకూలమయిన ఎగుమతివిధానా లవలంబిస్తే వ్యాపారస్థులకేగాక దేశానికంతటికీ మేలు కలుగగలదని ఆయన అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ఈ సందర్భంలో ఇంకా ఇలాగన్నారు:

"ధాన్యాలు అమ్మివేసిన తరువాతే ఎగుమతి కోటాలు నిర్ణయిస్తున్నారు. ఈ విధానాలు వ్యాపారస్థులకే అనుకూలంగా ఉన్నాయి. 1954 నించీ నేను సూచించిన విధానం ఆచరణలో పెట్టవలిసిందని కోరుతూనే ఉన్నాను. ఆ రోజుల్లో భారతప్రభుత్వం వాణిజ్యశాఖమంత్రిగాఉన్న శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి ఎంతో శ్రమపడి నా విధానం సరిఅయినదని నచ్చజెప్పాను. ఇప్పుడు శ్రీ మొరార్జీదేశాయి భారత ప్రభుత్వం వాణిజ్యశాఖ మంత్రిగా ఉన్నారు. అందుచేత మళ్లీ ఈ విషయంలో కాయశిక్షులా ప్రయత్నించడం అవసరం."

"వ్యవసాయ దారులే, ముఖ్యమైన సంపత్తి ఉత్పత్తిదారులు. రైతులు ఇతరులతో కలిసి తమ సంపద అనుభవిస్తున్నారు కనక నగరాలలో భాగ్యవంతులేర్పడ్డారు.

"అవసరమయిన ప్రదేశాలకు ఉత్పత్తిచేసిన ధాన్యాదులు మొదలయినవి రవాణా కాకపోతే వ్యవసాయదారులకు ధాన్యాల ధరలు తగ్గిపోతాయి. అందుచేత ఆయాప్రదేశాలకు ఎగుమతి చెయ్యడం మన ఆర్థిక వ్యవస్థకు చాలా అవసరం. వ్యవసాయదారులకు వాడుకదారులకు మధ్యవర్తులుగా వర్తకులుండడం చాలా అవసరం.

ఈ వర్తకులు ఉత్పత్తి దారులకు న్యాయ్యమయినధరలు లభించేటట్లు చూడాలి.

కమీషన్ ఏజంట్లపై అమ్మకంపన్ను తగదు

"కమీషన్ ఏజంట్ల వ్యాపారంమీద అమ్మకంపన్ను విధించడం సమంచితం కాదు. దీనివల్ల చివరికి దెబ్బతినేవారు వ్యవసాయదారులు. అందుచేత ఈవిషయం జాగ్రత్తగా పరిశీలించాలి. ఇది ప్రభుత్వం పరిశీలనకు తీసుకురావాలి. రైతులంతా కలిసి రైతుసంఘాలేర్పాటు చేసుకోవాలి. వీటివల్ల ప్రభుత్వానికీ, ప్రజలకు రైతుల సమస్యలు బోధపడగలవు.

"తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయం బాగా వృద్ధిపొందించాలి. తెలంగాణాలో రాతినేల ప్రాంతాలకు బావు లెంతయినా ఉపయోగిస్తాయి. ఇవి చాలా తక్కువఖర్చుతో తవ్వవచ్చును. ఒక్క చిత్తూరు జిల్లాలోనే 60 వేల బావులుంటవి.

ప్రజలంతా చిన్నమొత్తాల పొదుపు ఉద్యమానికి కాయశిక్షులా సాయం చెయ్యాలి."

ఇంతకుపూర్వం నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రసంగినూ వ్యవసాయ విక్రయశాలకై పబ్లిక్ వర్క్స్ శాఖ తాత్కాలికంగా ఇచ్చిన స్థలం శాశ్వతంగా ఇవ్వాలనీ స్థానిక ప్రజలలో వివాదాలవల్ల ఈ స్థల నిర్ణయంలో పదిళ్ళపాటు కాలహరణం జరిగిందనీ, ఇప్పుడీ వివాదాలు సమసిపోయినందుకు ఆనందిస్తున్నామనీ, సూర్యాపేటలో సుహృద్భావ వాతావరణం ఏర్పడినదనీ అన్నారు.

"వేర్వేరు కార్యక్రమాల ద్వారా రైతుల పరిస్థితి బాగు చెయ్యడమే ప్రభుత్వలక్ష్యం. ఈ విధమయిన విక్రయశాల లేర్పరచడం ఆలక్ష్యాలలో ఒకటి. ప్రజలు దేశంలో వస్తున్న మార్పులు గమనించాలి. సంఘంలో అందరి అభివృద్ధికీ పాటుపడాలి. చిన్నమొత్తాల పొదుపు ఉద్యమం అందరి అభివృద్ధి కోసము ఏర్పడింది. ఈ విషయంలో ఏ జిల్లాకూడా వెనకపడకూడదు. అదిలాబాదుజిల్లావంటి వెనకబడిన జిల్లాలో కూడా అనుకున్నంతకు మొత్తము వసూలు చేసి తీరాలని నిశ్చయించారు." అన్నారాయన.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చేపుక తిరించి వ్యవసాయ విక్రయశాల ప్రారంభించిన తరవాత, వ్యవసాయ పంటలు వేలంపాటకు కూడా ప్రారంభోత్సవం జరిపారు. మంత్రి సమ్ముఖాన రైతులు యథేచ్ఛగా వేలంపాటలలో పాల్గొన్నారు.

జిల్లాకలెక్టరు శ్రీ విలియం ముస్సు, కాంగ్రెసు నాయకులు శ్రీ కోదాటి నారాయణరావు, శ్రీ నారాయణరెడ్డి, శ్రీ కె. వెంకటరమణరావు, శ్రీ రాజేశ్వరరావు ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయినారు. వ్యవసాయ విక్రయశాల సంఘం తరపున ఆ సంఘం అధ్యక్షులు, శ్రీ సి. వి. రంగారావు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. కమిషన్ ఏజెంట్లసంఘం తరపున శ్రీ వై. రామనరసయ్య మంత్రికి మరి ఒక స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ సి. వి. రంగారావు వందనసమర్పణ చేస్తూ సూర్యాపేట ఒక ముఖ్య వాణిజ్య కేంద్రమనీ, మార్కెట్ కమిటీ ఆదాయం 15 వందలనించి 40 వేలవరకు పెరిగినదనీ అన్నారు. ఈ వాణిజ్య విక్రయశాలకు శ్రీ బులుసు సాంబమూర్తి పేరు పెట్టాలని ఒక తీర్మానం ప్రతిపాదించారు. హర్షధ్వనులతో ఈ తీర్మానం అందరు అంగీకరించారు.

దాల్మియా అప్పీలు

సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: తొమ్మిదిదాల్మియా-జైన్ సంస్థల వ్యవహారాలను విచారణ జరిపేందుకు ఒక సంఘాన్ని నియమిస్తూ కేంద్రప్రభుత్వం చేసిన ఉత్తర్వు చెల్లదని శ్రీ రామకృష్ణ దాల్మియా, మరి నలుగురు చేసిన అప్పీలుపై సుప్రీంకోర్టులో నేడు విచారణ ప్రారంభమైంది. ప్రభుత్వ ఉత్తర్వు సక్రమమైనదే అని బొంబాయి హైకోర్టు చెప్పిన తీర్పుపై వీరు అప్పీలు చేశారు.

శ్రీ దాల్మియాతోపాటు అప్పీలు చేసిన వారు శ్రీ జైదయాల్ దాల్మియా, శాంతిప్రసాద్ జైన్, శ్రేయాన్స్ ప్రసాద్ జైన్, షీతల్ ప్రసాద్ జైన్.

ఈ కంపెనీల నిర్వహణలో చాలా అవకతవకలున్నాయనీ, పద్దులను మార్చడం, నిధులను ఇష్టం వచ్చినట్లుగా బదిలీలు చేయడంవంటివికూడా జరిగాయనీ, అందువల్ల ఈ కంపెనీలలో పెట్టుబడిపెట్టినవారి శ్రేయస్సును, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెటుకొని విచారణ జరుపవలసి ఉందని 1956 డిశంబరు 11వ విచారణసంఘ నియామక శాసనం ప్రకారం ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ ప్రభుత్వ ఉత్తర్వులో పాటు అసలు చట్టమే చెల్లదని శ్రీ దాల్మియా ప్రభృతులు దావా వేశారు. ఈ శాసనాన్ని చేసే హక్కు పార్లమెంటుకు లేదనీ, ఉత్తర్వు రాజ్యాంగం 14వ కూ విరుద్ధమనీ వీరు వాదిస్తున్నారు.

భీమా నిధుల దుర్వినియోగంపై విచారణ

భారత భీమాసంస్థ నిధులను దుర్వ్యయం చేసినట్లు శ్రీ రామకృష్ణ దాల్మియాపై చేసిన ఆరోపణల విచారణ ఎంతవరకూ వచ్చిందని లోక్‌సభలో నేడు శ్రీ టి. బి. విఠలరావు ప్రశ్నించారు. ఈ విషయంలో అదనపు జిల్లా మేజిస్ట్రేట్ చేసిన ఉత్తర్వులపై ముద్దాయి తెలిపిన అభ్యంతరాలను, పునర్విచారణ దరఖాస్తులను అన్నింటినీ త్రోసివేశారనీ, కోర్టులో ప్రాసిక్యూషన్ తరపు వాదం పూర్తి అయి, ముద్దాయి తరపు వాదం ప్రారంభమైందనీ ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ భగత్ తెలిపారు.

చాగ్లా నివేదిక: రాజ్యసభలో ప్రస్తావనలేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: ఈ వేళ రాజ్యసభలో చాలా మంది సభ్యులు చాగ్లా విచారణ సంఘం నివేదిక పుటలు తిరగేస్తూ కూర్చున్నా ఎవరూ ఆ నివేదికలో అంశాలు గురించి ప్రస్తావించలేదు.

కేవల 'ధూషణప్రాయమైన విమర్శ' చేయరాదని, అలాంటి విమర్శ చేయడంవల్ల 'సమర్థులైన పనివారు' ప్రభుత్వానికి లేకుండా పోయే ప్రమాదం వాటిల్లుతుందని శ్రీ పృథ్వీరాజ్ కపూర్ (నామినేట్ చేసిన సభ్యుడు) సూచించారు.

దానిపై కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా చాగ్లా నివేదిక ప్రతిని చూపుతూ "ఇది ముఠా నాయకుని గురించిన నివేదిక" అన్నారు.

పరిపాలనలో "ఇలాంటి అక్రమమైన వ్యాపారాలు జరిగితే" ప్రభుత్వానికి ప్రజల సహకారం కరవు అవుతుందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జోగేష్ చంద్ర ఘటర్జీ హెచ్చరించారు.

ముంద్రాకు జరిమానా

కలకత్తా మేజిస్ట్రేట్ తీర్పు

కలకత్తా, ఫిబ్రవరి 13: 1956 అక్టోబరు 31తో అంతమైనసంవత్సరంలోకంపెనీ చటనిబంధనలప్రకారం జెన్సస్ అండ్ కంపెనీ లిమిటెడ్ సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేయనందుకు, ఈసంవత్సరం తాలూకు కంపెనీ ఆస్తి అప్పుల, లాభనష్టాల జేరీజులను రూపొందించనందుకు ఈ కంపెనీ డైరెక్టర్లు ఐదుగురికి కలకత్తా చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ డి. యన్. దాస్‌గుప్తా జరిమానాలు విధించారు. శ్రీయుతులు హెచ్. డి. ముంద్రా, యస్. యస్. హెచ్‌సిట్‌వెల్, సి. వి. గ్రాహం, ఎ. హెచ్. మిట్టెల్, కె. యన్. తపూరియాలు ఈ కంపెనీ డైరెక్టర్లుగా ఉన్నారు. కంపెనీచట్టం 168,210(ర) విభాగాలనుసరించి వీరికి ఒక్కొక్కరికి రు 125 జరిమానా విధించారు. 168 వ నిబంధన ప్రకారం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయనందుకు కంపెనీకి నూరు రూపాయలు జరిమానా వేశారు. ఈ జరిమానాలను చెల్లించి వేశారు.

బొంబాయిలో విచారణ వాయిదా

బొంబాయి, ఫిబ్రవరి 13: శ్రీ హెచ్. డి. ముంద్రా, ఆయనసోదరుడు శ్రీ తులసీదాస్

అరిగిన మీ పాత టైర్లకు ప్రఖ్యాత మీనుగు మూడ్డు టైర్ రిటెడ్ పద్ధతిన మరికొత్త ఆకారం, మన్నిక యివ్వండి.
Calicut Tyre Retreading Co., Kozhikode, Vijayawada, and Nagpur.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
పనిపేరు: ములికంటేరు బాగుకు రెమ్యువేయుట మరియు పల్లయి వాగుపై త్రవ్వుట-ఉదయగిరి తాలూకా, నెల్లూరుజిల్లా.
సూపరింటెండింగ్ యింజనీయరువారి ఆఫీసులో 4-8-1958 సాయి 4 గంటల వరకు పైపనికి "కోటేషన్" కాంట్రాక్టు ఫారములో సీలుచేయబడ్డతీసికొనబడును. టెండరు షెడ్యూలు దరఖాస్తుపు అడుగు లేదు 26-2-58
టెండరు ధరావత్తు రూ. 8000/-
సూపరింటెండింగ్ యింజనీర్, నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

కావలెను

కాకినాడ పంచాయితీకి డి. 60-8-90 శాతం స్కేలు మరియు మామూలు కరువు జతెముతో ఒక సంవత్సరము కాలము III వ గ్రేడ్ టౌన్ ప్లానింగ్ మరియు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగం తాత్కాలికమైనది. ఇతర వివరములు పంచాయితీనుండి ఆఫీసు పని వేళలు వేళలలో తెలిసికొనవచ్చును.

యోగ్యతలు: (1) సివిల్, ఇంజనీరింగ్ కాలేజి, లోయర్ సబార్డినేట్ డిప్లొమా; లేక (2) బిల్డింగ్, డ్రాయింగ్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, సర్వేయింగులందు గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలలో ఉత్తీర్ణతతోపాటు పనిచేసిన అనుభవం లేదా టౌన్ ప్లానింగ్ అనుభవం. (3) డిప్యూటీ సూపర్‌వైజర్ పరీక్ష అయియుంటూ, కనీసము ఒక సంవత్సరము టౌన్ సర్వేయరుగా లేక సర్వేయరుగా లేక డ్రాఫ్ట్‌మన్‌గా యోగ్యతగల ఉద్యోగములో గాని పనిచేసిన అనుభవము.

వయస్సు: 22-3-58 తేదీ నాటికి 25 సం॥ల లోపుయుండరాదు.

దరఖాస్తు: విద్యాయోగ్యతలు, వయస్సు సంబంధించిన సర్టిఫికేట్ల ఆటెస్టెడ్ నకళ్లతో పూర్తి వివరములు తెలుపుతూ దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కాకినాడ పంచాయితీ, గుంటూరు జిల్లా వారికి 22-2-58 తేదీన గాని ఆ తేదీకి ముందుగాగాని చేరునట్లు పంపవలెను. ఇంటర్వ్యూ సమయములో ఒరిజినల్ సర్టిఫికేట్లు కోరబడును.

కాకినాడ, } డి. పంగీతరావు,
గుంటూరుజిల్లా. } ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

ఆంధ్రా యూనివర్శిటీ
[redacted] పెండరు నోటీసు
[redacted] A A 4/9351/57
ఆంధ్రా యూనివర్శిటీ ఆవరణంలో [redacted] ఆడిటేరియంలో బాహ్యపైన రెండు [redacted] టాంకులు యేర్పాటు చేయుటకు ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారు [redacted] 22-2-58 తేదీ శనివారం సాయి [redacted] గంటలవరకు సీలుచేసిన టెండర్లు ఆహ్వానింపబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు కావలసినవారు వాని ఖరీదు [redacted] రు. 3/-లు చెల్లించి దరఖాస్తు చేసి పొందవచ్చును.
డి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అకౌంటెంటు రిజిస్ట్రారు (అకౌంట్స్)
ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

లూమ్ మరియు లిమిట్ స్విచ్‌లు
తయారీదారు:
హిందుస్థాన్ క్లాత్‌నర్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.
HKS
Quality Switchgear

'సచివాలయంలో 'మంది'కి తగినంతపని జరగడంలేదు'

సిబ్బంది తగ్గింపుపై ముఖ్యమంత్రి వివరణ: ఖాయపు ఉద్యోగులకుహానిఉండదనిహామీ

హైదరాబాదు, ఫిబ్రవరి 13: "సచివాలయంలోని ప్రభుత్వశాఖల సంఖ్య పదమూడునుంచి పదకొండుకు తగ్గించాలని నిశ్చయమైంది. రెండు కార్యదర్శుల పదవులు, నాలుగు ఉపకార్యదర్శుల పదవులు, పదిహేను సహాయ కార్యదర్శుల పదవులు, రద్దుఅవుతాయి. దాదాపు 150 మంది ఉద్యోగులను తగ్గించదలచాం. అయితే శాశ్వతమైన ఉద్యోగం వున్న వారెవరికీ ఉద్యోగ భంగంవుండదు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ తమ నివాసంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు: "సచివాలయంలో పని ఇంకా సమర్థంగానూ, తొందరగానూ జరిపే ఉద్దేశ్యంతో కొన్ని తీవ్రమైన మార్పులు చేయదలచాం. ప్రస్తుతం సచివాలయంలో 180 గజెటెడ్ పదవులు, 1750 నూపరింటెండెంట్లు, గుమాస్తాలు, దాదాపు 250 బంట్రోతుల ఉద్యోగాలు వున్నాయి. ఇందులో దాదాపు 300 ఉద్యోగాలు తాత్కాలికమైనవి"

ఒకవంక ఉద్యోగులనుతగ్గిస్తూవుంటే మరోకవంక కొన్ని పదవుల ఉద్యోగులను వేస్తేవేగాని పని తెమలదని శాఖా కార్యదర్శులు చెప్పేదాన్నిగూర్చి ఏమి చెబుతారు అనగా ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "ఇంతమంది ఉద్యోగులున్నంతిమాత్రమున పని తెములుతుందని నేను భావించను. సచివాలయంలో సిబ్బంది ఇబ్బడి ముబ్బడిగా పెరిగిందిగాని సంఖ్యకుతగినిన పని జరుగుతున్నదా అనేది ప్రశ్న. 250 మంది టైపిస్టులు వున్నారు. ప్రతి ఒక్కరు చేయవలసిన పని చేస్తున్నారో? అలాగే లోయరు డివిజన్ గుమాస్తాలు కొన్ని శాఖలలో ఏమీ పనిచేయరు. మరి ఏమి చేస్తారంటే ఎక్కడకైనా వెళ్ళి కాగితం తెమ్మంటే తెస్తారట. వాళ్ళూ పట్టభద్రులే. పని వప్పగిస్తే తెచ్చుకొని చేస్తారు. ఈ వ్యవహారములన్నీ పరిశీలనలో వున్నాయి."

సచివాలయ సామర్థ్యం పెంచే కార్యక్రమం

"సామాన్యపరిపాలన, ఆర్థిక, ప్రణాళికలలో అవసరమైనదానికన్న హెచ్చు సిబ్బందివున్నందున తగ్గిస్తున్నాం. పరిశ్రమలు, కార్మిక శాఖలను కలపవలెనా లేక ఆరోగ్యము, స్థానిక స్వపరిపాలనను కలపవలెనా నిర్ణయంచేయలేదు. ఈ శాఖలను విలీనంచేయాలని ఆలోచనలో వుంది. స్థానిక పరిపాలన, ఆరోగ్యం, నిర్మాణశాఖలలో హెచ్చు సిబ్బంది లేదు. ఉదాహరణకునిర్మాణశాఖలలో గుమాస్తా 27 "కరెంట్టు" చూసే హెచ్చు సిబ్బంది పరిపాలనశాఖలలో 7 "కరెంట్లు" చేసే చూస్తున్నాడు. నిర్మాణశాఖలలో సాధ్యమైంది మరోశాఖలో ఎందుకు కారాదు. ఈ కారణత్యం పోవాలి. ఇక ఆయాశాఖలలో రిజిస్ట్రారుపదవులు వున్నాయి. ఇంతవరకు ఆపదవులు ఖాళీ అయినప్పుడు వానిని భర్తీ చేయటం లేదు. ఇకముందు ఆపదవులువున్నవారిని సహాయకార్యదర్శులుగా వెనా పైకి పంపాలి. లేదా ఉద్యోగం తీసివేయవన్నా చేయాలి అనుకున్నాం. సచివాలయం ఇంకా సమర్థంగా, చురుకుగా పనిచేసే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. ఈ తీవ్ర కార్యక్రమం కేంద్రాంశం ముందుదుగు చేసేశా చాలు."

"సచివాలయంలో ఈ పరిశీలన పూర్తిఅయింది గనుక ఇక పొదుపు సంఘంవారు రివిన్యూబోర్డు వ్యవహారాలు పరిశీలిస్తారు."

పాకిస్తాన్‌కు బియ్యం ఎగుమతి

"పాకిస్తాన్‌కు బియ్యం ఆంధ్రనుంచి ఎగుమతి అవుతోందనే వార్తలు తమకు విస్మయం కలిగిస్తున్నవని" ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు బదులు చెప్పారు.

"పాకిస్తాన్‌కు గోవా నుండి బియ్యం పోవాలి. గోవా ఆంధ్రకు సరిహద్దు కాదు. ఆంధ్రకు దక్షిణ మండలంలో చెప్పిన మైసూరు మున్నగు ప్రాంతాలకు బియ్యం పోతున్నాయి. మైసూరు సరిహద్దును కట్టుదిట్టం చేశామంటున్నారు. అది కట్టుదిట్టం చేసే ఆంధ్ర నుంచి గోవాకు ఎల్లావెడతాం? ఈ విషయమై మాకెవ్వరూ వ్రాయలేదు. మేమెట్టి చర్యతీసుకోనూ లేదు."

దాన్యం ధరలు

మరో ప్రశ్నకు సమాధానముగా గతి నెపెంబరులో వున్నధాన్యం ధరలను ఇప్పుడు నిర్ణయించడానికి కేంద్రం అనుకూలంగా వున్నటు లేదన్నారు. రాజధానిలో ధరలు తగ్గడానికి సహకారసంస్థలద్వారా బియ్యం సరఫరా కావటం ఒక సూర్యమేనని, ఈ విషయమై వ్యవసాయమంత్రి శ్రద్ధవహిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

రాజ్యసభ స్థానాలకు కాంగ్రెసు పోటీ

రాజ్యసభకు ఆరుస్థానాలకు జరిగే ఎన్నికలకు నాలుగుస్థానాలకు మాత్రమే కాంగ్రెసు అధికారికంగా పోటీచేయదలచిందని ముఖ్యమంత్రి అన్నారు. అభ్యర్థుల [illegible] అయిందన్నారు. జాతీయస్వతంత్రులు బలంతో మరొక అభ్యర్థి నెగ్గవచ్చు అన్నారు. ప్రతిపక్షానికి ఒక స్థానం ఎల్లాగూ రాగలదన్నారు. ఈ ఎన్నికను అన్ని పక్షాలు ఏకగ్రీవంగా జరుపుకుంటే మంచిదన్నారు.

అధార విద్యా శిక్షణ పొందే అధ్యాపకులు

ప్రభుత్వ నిర్లక్ష్యానికి విచారం

హైదరాబాదు, ఫిబ్రవరి 12: తెలంగాణా ప్రాంతంలో వివిధ బోధనా పాఠశాలల్లో ఆధార విద్యా శిక్షణ పొందుతున్న రెండవ సంవత్సరం విద్యార్థుల ప్రతినిధులు ఇవాళ హైదరాబాదు ఉపాధ్యాయ సమితి కార్యాలయంలో సమావేశమై "ఎన్నిసార్లు విన్నవించుకున్నా మొదటి సంవత్సరం వారికి ఇస్తున్నట్లు తమకుకూడా పూర్తి జీతం, కరవుభత్యం ఇంటి అద్దె మంజూరు చేయవందుకు విచారం తెలిపారు.

ఇల్లా మంజూరు ఆలస్యమవడంవలన ఉపాధ్యాయుల కష్టాలు, అసంతృప్తిని విద్యాశాఖాధికారికి తెలియజేయాలని కూడా నిశ్చయించారు.

నల్గొండ, ఆదిలాబాదు, కరీంనగరం, వికారాబాదు, పంగారెడ్డి, హైదరాబాదు బోధనా పాఠశాలల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాదు శాఖకు చెందిన శ్రీ రామాచారి ఈ సమస్యను వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన ఉపాధ్యాయ సమితి అధ్యక్షుడు శ్రీ వి. పి. రాఘవాచారి ఈ విషయంలో సర్కారు సమితి నివేదించిన అనేక సందర్భాలలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుందనీ కార్యాచరణ సంఘం అవసరమైన చర్య తీసుకుంటుందనీ చెప్పారు.

వ్యవసాయాదాయం గరిష్ఠ పరిమితి

రాష్ట్రమంతటా ఒకే విధంగా ఉంటుంది

సూర్యాపేట, ఫిబ్రవరి 9: భూసంస్కరణలను ప్రవేశపెట్టటం వలఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో వ్యవసాయాదాయం పైనిర్ణయించే గరిష్ఠపరిమితులలో తేడాఉన్నప్పటికీ చివరికిరాష్ట్రమంతటికీ ఒకే విధమైన గరిష్ఠపరిమితి నిర్ణయిస్తారని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తెల్పారు.

తెలంగాణాప్రాంతంలో ఇదివరకే భూసంస్కరణలు అమలులోకి వచ్చాయి. ఇక్కడ వ్యవసాయాదాయంపై గరిష్ఠపరిమితినిరు 3,600 నిర్ణయించారు. కానీ, ఆంధ్ర ప్రాంతంలో ప్రవేశపెట్టనున్న భూసంస్కరణలను, అనుసరించి గరిష్ఠపరిమితిని రు 5400 నిర్ణయించవలసి ఉన్నది.

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణరాజుతో కలిసి శ్రీ రామచంద్రారెడ్డి కొత్తవాడనుంచి హైదరాబాదువస్తూ ఇక్కడకు వచ్చారు.

ప్రజల ఇష్టాయిష్టాలకు విరుద్ధంగా హిందీభాషను వారిపెత్తిన రుద్దే అవకాశంఎవ్వరికీ లేదనీ, అయితేమంచిమాట లచేతవారిని ఒప్పించిఆభాషను వారిచేత నుర్తింపచేయటం అవసరమనీ శ్రీ సత్యనారాయణరాజు ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తలతో మాట్లాడుతూ చెప్పారు.

పత్రికావిలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రదేశ్ కాంగ్రెసు సంఘ నూతనఅధ్యక్షుని ఎన్నిక వచ్చేనెలలో జరుగుతుందని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

నాయకులిద్దరూ ఇక్కడనుంచి వేళ్ళేముందు శ్రీయుతులు మహమ్మద్ ఇస్మాయిల్, ఎన్. సుబ్బారావు, ఎం. తిరుమలరావు ప్రభృతులు, వారికి రైలు స్టేషనులో వీడ్కోలు చెప్పారు.

తిరుపతిలో రోడ్ల మరమ్మతు

గవర్నరుకు పురపాలకుల వినతి

తిరుపతి, ఫిబ్రవరి 11: యాత్రికుల రాకపోకలవల్ల ఈ పట్టణంలోని రోడ్లు దెబ్బతిన్నాయనీ, వీటి సన్నంటి నీరు ముమ్మరులేదని రోడ్లుగా మార్చాలని తియారుచేసిన పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినప్పటికీ, సంవత్సరాలు గతించినా ఇంతవరకూ ఋణ రూపంలోగానీ, ఉచితంగాగానీ ధనం మంజూరు కాలేదనీ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సి. ఎస్. వీరాస్వామి నాయుడు, ఇతర తత్ఫలులు ఈ వేళ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్‌ను ఇక్కడ సందర్శించి విజ్ఞప్తి చేశారు.

శ్రీ సచార్, భార్యా సమేతంగా నిన్న రాత్రి కడపనుంచి రేణిగుంటవచ్చి, ఈవేళ ఉదయం చిత్తూరు జిల్లాలో పర్యటన కుపక్రమించారు. జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. రత్నం, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. గోపాలరెడ్డి ఆయనకు స్వాగతం చెప్పారు: రేణిగుంట పంచాయితీసంఘం తరఫున అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. పురుషోత్తం గవర్నరుకు పూలహారం వేశారు. తదుపరి శ్రీ సచార్ ఈ పట్టణానికి వచ్చారు.

శ్రీ సచార్ ఇక్కడకురాగానే, తమను చూడవచ్చిన పత్రికా విలేఖరులను ప్రశ్నించి జిల్లాలోని ప్రజల పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రజలు అధికారులకు పెటుకున్న దరఖాస్తులకు సమాధానాలు రావటానికి చాలా ఆలస్యం అవుతోందనీ, తిరుపతి పురపాలక పరిహద్దులలో ఉన్నరోడ్లు యాత్రికుల రాకపోకలవల్ల దెబ్బతిన్నాయనీ, వీటి మరమ్మతు విషయమై మంత్రులకు, ఇతరఅధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తులు పంపుకున్నా ఇంతవరకూ ప్రయోజనం లేకపోయిందనీ పత్రికా విలేఖరులు ఆయనకు తెల్పారు. శ్రీ సచార్ వీరు చెప్పిన విషయాలను శ్రద్ధగావిని, అవసరమైన దర్యాప్తు చేయించగలమని మాట ఇచ్చారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి

అనంతరం శాసన సభ్యులు శ్రీయుతులు ఆర్. నాథమునిరెడ్డి, పి. గోపాలరెడ్డి, జిల్లాకాంగ్రెసుకార్యదర్శి శ్రీ వి. వి. మునుస్వామినాయుడు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. మునిరెడ్డి గవర్నరును సందర్శించారు. వ్యవసాయావసరాలకు ఈ జిల్లాలోని గ్రామాలకు విద్యుచ్ఛక్తిలభింపజెయ్యాలనీ, ఈపురపాలక సంఘానికి ఆర్థిక సహాయం అందజెయ్యాలనీ శ్రీ నాథమునిరెడ్డి కోరారు. ఆంధ్ర-మద్రాసు సరిహద్దుల విషయంలో ప్రజలకు కలిగిన ఆ సంతృప్తిని సాధ్యమైనంతి తొందరలో కొలగించాలని, తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘంలో చిత్తూరుజిల్లా వారికి ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలనీ శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తిచేశారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ వీరాస్వామినాయుడు, ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టరు శ్రీ వి. కె. సంజీవ మొదలియార్, పట్టణ సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. రాధాపతి, శ్రీయుతులు ఎ. కన్నయ్య నాయుడు, కె. ఆదికేశవులు నాయుడు, వి. రాఘవేంద్రరావు, వి. ఎస్. రావు, ఎం. ముత్తుకృష్ణుడు మొదలైనవారు కూడా శ్రీ సచార్‌ను కలుసుకున్నారు. చేనేత సహకార సంఘాలకు చెందిన ప్రతి పారిశ్రామికసహకారసంఘానికి రు 800 చొప్పున, పెట్టుబడిధనం అప్పుగా ఇవ్వాలని, చేనేత వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేయగలిగే అవకాశాలను వృద్ధి చెయ్యాలనీ శ్రీ సంజీవ మొదలియార్ మనవి చేశారు. బాలురు త్రివ్వించు కోవటానికి ప్రస్తుతంజిల్లాలోని మెట్ట ప్రాంతాల వారికి లభింపచేస్తున్న సహాయాన్ని అన్ని ప్రాంతాల వారికి అందజెయ్యాలని, విద్యుచ్ఛక్తి ధరలను తగ్గించాలని శ్రీ ఆదికేశవులు నాయుడు అర్థించారు.

తిరువాతి గవర్నరు తమ బృందంతో కలసి తిరుమలై వెళ్ళారు. అక్కడ ఆయనకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఎ. భగవంతరావు, దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, స్వాగతం చెప్పారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ సి. అన్నారావును, తదితర అధికారులను శ్రీ సచార్‌కు పరిచయం చేశారు. ప్రయాణీకుల భవనంలో కొంతసేపు విశ్రాంతి తీసుకున్నతరువాత గవర్నరు తమ బృందంతో కలసి దేవాలయానికి వెళ్ళారు. శ్రీయుతులు సి. అన్నారావు, టి. దేవరాజు మొదలైనవారు ఆయనకు స్వాగతం చెప్పి, లోపలకు తీసుకు వెళ్ళారు. (స్వ. వి.)

"పంచదార పరిశ్రమ అభివృద్ధికి దేశవాళీ యంత్రాలను వాడాలి"

అభివృద్ధిసంఘం 8 వ సమావేశంలో శ్రీ పూరి సలహా

కడలూరు, ఫిబ్రవరి 12: విదేశీ ద్రవ్యస్థితి బాగుండనందువల్ల కొత్త పంచదార మిల్లుల స్థాపనపని వెనకపడుతోందని, అందువల్ల, పంచదార పారిశ్రామికులు దేశంలో తియారవుతున్న యంత్రాలను ఉపయోగించి, పరిశ్రమను అభివృద్ధి చెందించడం అవసరం అని పంచదార పరిశ్రమ అభివృద్ధి సంఘం 8 వ సమావేశంలో అధ్యక్షోపన్యాసం ఇస్తూ శ్రీ టి. సి. పూరీ అన్నారు.

"మన దేశంలో తియారైన యంత్రాలు అంత బాగుండకపోవచ్చు. అయినా వాటినే మనంకొని, ఆ పరిశ్రమకు ప్రోత్సాహం ఇస్తే, ఆ యంత్రాలు తప్పకుండా బాగుపడతాయి అని ఆయన విశదం చేశారు.

ప్రస్తుతం దేశంలో ఈ యంత్రాలకు లభిస్తున్న ప్రోత్సాహంవల్ల, 1955 వాటికన్నా, వాటి ఉత్పత్తి పెరిగిందని, 1955 లో రు. 19 లక్షల యంత్రాలు తయారైతే, 1957 మొదటి ఆరు నెలల్లోనూ రు. 40 లక్షల యంత్రాలు తయారైనాయని ఆయన చెప్పారు. 1956 లో రు. 22 లక్షల యంత్రాలు తయారైనాయి.

ఉత్పత్తి పెరిగింది

ఈ సంఘం సమావేశం కడలూరుకు సమీపంలో వున్న సెల్లికుప్పం గ్రామంలోజరిగింది. దాదాపు 20 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరైనారు. తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ పూరి ఇంకా ఇలా అన్నారు: 1956-57 లో 20 లక్షల 80 వేల టన్నుల పంచదార ఉత్పత్తి అయింది. ఇది ఆ క్రిందటి సంవత్సరం ఉత్పత్తికన్నా 1 లక్ష 70 వేలటన్నులు ఎక్కువ. అయితే ఈ ఉత్పత్తిని సాధించడానికి మిల్లులు ఎక్కువకాలం పనిచేశాయి. ముఖ్యంగా ఉత్తర హిందూస్థానంలో మిల్లులు ఇట్లా ఎక్కువఅవస్థ పడ్డాయి.

కొత్త మిల్లులు

"రెండోప్రణాళిక కాలంలో కట్టవలసివున్న అన్ని కొత్తమిల్లులకు ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చివేసింది. ఇప్పుడు ఇక పొడుపడిన మిల్లులబాగుకు, విస్తరణకుమాత్రమే లైసెన్సులు ఇస్తారు. సహకార పద్ధతిని పంచదార మిల్లులు కట్టదలిస్తే, లైసెన్సులు వస్తాయి. ఇప్పటికు లభించిన లైసెన్సులనుబట్టి 9 కొత్త మిల్లులు అవుతాయి. ఇందులో 6 సహకార పద్ధతిమిల్లులు. వీటిల్లో ఉత్పత్తి ప్రారంభమైంది. ఇవి కాక, పూర్వంనుంచీ వుంటున్న 20 మిల్లుల్లో విస్తరణకార్యం అమలు జరిగింది. ఈ అన్నిపనులవల్ల పాలకు మరో 2 లక్షలటన్నుల పంచదార ఉత్పత్తి కావలసివుంది.

1957-58 లో మరో 12 కొత్త మిల్లులు

1957—58 లో మరో 12 కొత్త మిల్లులు లేస్తాయి. ఇందులో 7 సహకారపద్ధతికి చెందినవి. పాతమిల్లులో మరో పదింటిలో విస్తరణకార్యక్రమం పూర్తవుతుంది. ఈ అన్నింటివల్ల 1957—58 నుంచీ పాలకు మరో 2 లక్షల టన్నుల పంచదార అధికంగా ఉత్పత్తి కావలసివుంది. ఇంకాకట్టవలసి వున్నమిల్లులను కడితే, పెంచవలసివున్న పాతమిల్లులను పెంచితే, రెండుమూడు ఏళ్ళలో పాలుకు 6 లక్షల టన్నుల చొప్పున అదనంగా పంచదార ఉత్పత్తి అవుతుంది.

పంచదార ఎగుమతులు

"నిరుడు 1 లక్ష 74 వేల టన్నుల పంచదార మన దేశంనుంచి ఇతర దేశాలకు ఎగుమతి అయింది. ప్రపంచం అన్ని దేశాల్లోనూ ధరలు పెరగడంవల్ల, ఈ వ్యాపారం కొంత లాభదాయకంగా జరిగింది. కాని అంతిటితో ఆగక ఇంకా ఎగుమతులు చేయాలనే వున్నందువల్ల, టన్ను 1 కి 16 17 పౌనల చొప్పున నష్టంవచ్చి, వచ్చిన లాభం కాస్తా, ఈ నష్టాలను పూడ్చుకోడానికి సరిపోతోంది. అయితే ఇప్పుడు పంచదార మిల్లు యజమానుల సంఘంవారు ప్రభుత్వం వారికి ఈ విషయంలో మూడు రకాల సూచనలు చేశారు. త్వరలో వీటినిగూర్చి నిర్ణయం జరుగుతుందని అనుకుంటున్నాము.

పంచదార మిల్లులో పనిచేసే కార్మికుల కూలీలను తరగతులవారీగా నిర్ణయించడానికిగాను ప్రభుత్వంవారు కూలీ నిర్ణయసంఘాన్ని వేసినందుకు శ్రీ పూరీ సంతోషించారు. కార్మికుల మధ్య, యజమానుల మధ్య పరస్పరాధ్యలేనిదే, పరిశ్రమ బాగుపడదని చెప్పారు.

తూకాలసంగతి

తూకాల విషయంలో మెట్రిక్ మాన పద్ధతిని గురించి పరిశీలించడానికి పూర్వం వీరు ఒక సంఘాన్ని నియమించివున్నారు. వారి విశ్వాసాలు వేటి సమావేశంలో దర్శకు వచ్చాయి. పంచదార తూకానికి చెరుకు తూకానికి క్వింటాల్ ప్రమాణ మానంగా వుంటే బాగుంటుందని వీరు సూచించారు. (క్వింటాల్ అంటే 100 కి॥లో గ్రాములు) 1958 నుంచి ఈ తూకం పద్ధతిని అనుసరించడం మంచిదనిగూడా సూచించారు.

జంటనగరాలకు బియ్యం సరఫరా

చిల్లరవర్తకులచే కొత్త సంస్థ ఏర్పాటు

హైదరాబాదు, ఫిబ్రవరి 13: లాభం నష్టం లేని ప్రాతిపదికపై హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలకు బియ్యం సరఫరాచేసే నిమిత్తం 'రాజధాని బియ్యం సప్లయిలు' అనే పేరుతో ఒక సంస్థ ఏర్పడింది.

ఈ సంస్థను సోమవారంనాడు చిల్లర వర్తకుల సమాఖ్య సమావేశంలో ఏర్పాటుచేశారు.

వాడుకందార్లకు బియ్యం సరఫరా చేసేందుకు జంటనగరాల్లో చౌకడిపోలను ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఈ డిపోలలో ధర బజార్లో అమ్మే ధరలకంటె తక్కువస్థాయిలో వుంచుతారు.

మిల్లువస్త్రంపై అదనపు సుంకం

చేనేతవస్త్రం అమ్మకానికి: గోపాలరెడ్డి హామీ

మంగళగిరి, ఫిబ్రవరి 9: రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెరగడానికి, చేనేతవస్త్రాలు విడుదలయ్యేందుకు, ఏలుగా, మిల్లువస్త్రాలపై అదనంగా ఎక్సయిజు సుంకం విధించడానికి కేంద్రాన్ని కప్పించే ప్రయత్నంచేయదలచినట్లు ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు చేనేత సప్తాహ సందర్భంలో జరిగిన సభలో తెలియజేశారు.

శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ శిరంధాసు పాండయ్య ప్రభృతులు మంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీ దామర్ల రమాకాంతరావు చేనేత సప్తాహ ప్రాముఖ్యం వివరించారు. అధ్యక్షులు చేనేత పరిశ్రమాభివృద్ధికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తగు ఆర్థిక సహాయాన్ని సహకారసంఘాలకు ఇవ్వాలని సూచించారు.

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ మిల్లు వస్త్రాలపై అదనంగా ఎక్సయిజు సుంకం విధించటానికి ప్రయత్నించి నపుడే చేనేతకు పరోక్షంగా సహాయం జరిగే అవకాశం వున్నదన్నారు. చేనేత వస్త్రాలకు ఆకర్షణీయంగా తయారుచేయాలని సూచించారు. పారిశ్రామికులంతా సహకార సంఘాలలో చేరాలని కోరారు.

శ్రీ వెనిగళ్ళ గోపాలరావు వందన మర్పించారు.

వధువు కావలెను

దక్షిణ రైల్వేలో పనిచేయుచున్న 25 సం॥ల బ్రాహ్మణేతర యువకునకు గృహకృత్యములందు నైపుణ్యం గల అందమైన కన్యకావలెను. వివరములతో బాక్సు నెం. 308, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కు వ్రాయగోరడమైనది.

6 వ వారం
ఆంధ్ర దేశమంతటా
అరుణా ఫిల్మ్స్‌వారి
భూమ్లు పర్జా
డైరెక్షన్: R.M.కృష్ణస్వామి

నేడే చూడండి
శ్రీరాజరాజేశ్వరి పిక్చర్స్ వారి
అన్న-తమ్ముడు
మాటలు: పినిశెట్టి శ్రీరామమూర్తి.
సంగీతం. అశ్వత్థామ.
జానకి. మాలతి. రాజసులోచన. గిరిజ.
ఎన్.టి.రామారావు. జగ్గయ్య. రేలంగి. ముక్కామల.
కె.వి.యస్. శర్మ. కుటుంబరావు నటించినది.
చక్రవర్తి రిలీజ్.
దర్శకుడు. సి.యస్. రావు. నిర్మాత. కడారు వెంకటేశ్వరరావు *M.A.,B.L.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు-4. Phone : 71354.
బ్రాంచి: 7, సారంగపాణి కోవిల తూర్పువీధి, కుంబకోణం.
అన్ని మందుల షాపులలోను దొరుకును.

A Kitchen with
R. S. BRAND
STAINLESS STEEL UTENSILS
DOES NOT ESCAPE SIGHT...
Contact:—
PATILAL SOMALAL & CO. 109 BAPU KHOTE STREET, (JAMLI MAHOLLA) BOMBAY 3.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6&7, [illegible] Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.